## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:349 | శుక్రవారం జూలై 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు – రాహుల్ గాంధీ



●విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాహుల్ గాంధీ, ఇండియా కూటమి
●నీట్ పేపర్ లీక్‌పై చర్యలు, విద్యా సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
●గాంధీ స్మృతి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన, విద్యార్థులకు నివాళి
●రాహుల్, ప్రియాంక సహా విపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత
●విద్యార్థులు ఒంటరి వారు కారని, అండగా ఉంటామని రాహుల్ హామీ
●జంతర్‌మంతర్ పరిసరాల్లో అర్ధరాత్రి వరకు ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

2లో ▶

## జనసముద్రం న్యూస్ వార్తకు స్పందన..!!

### "మామ".. నువ్వు నాటిన మొక్కకి

# నీరు రక్షణ కరువాయే..!!

## వార్తకు స్పందించిన అధికారులు..!!

●ఇద్దరి అధికారులపై వేటు..? పై స్థాయి అధికారులు...కిందిస్థాయి అధికారులును మందలించి తగు సూచనలు ఇవ్వడం..!!
●మిగిలిన స్థలములో మొక్కల నాటి సంరక్షణ చేసి.. సెంట్రల్ మినిస్టర్.. సీఎం.. ఉప ముఖ్యమంత్రి.. నాటిన మొక్కల వద్ద వారి పేర్లతో బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది... ఏ పీ ఓ..!!



మిగతాది 2లో

## ఈ తరానికి ఓపిక తక్కువ..

### 'హనీమూన్ హత్య' కేసులో సుప్రీం వ్యాఖ్యలు

●హనీమూన్ హత్య' కేసులో సోనమ్ బెయిల్‌ను రద్దు చేసిన సుప్రీంకోర్టు
●మూడు వారాల్లో లొంగిపోవాలని సోనమ్‌కు ఆదేశం
●ఈ తరానికి ఓపిక తక్కువ, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం తగ్గిందని సుప్రీం వ్యాఖ్య
●సోషల్ మీడియా ప్రభావం, చిన్న కుటుంబాల వల్ల విలువల్లో మార్పు వచ్చిందని అభిప్రాయం
●పిల్లల్లో భావోద్వేగ నియంత్రణకు కుటుంబం కీలకమని ధర్మాసనం సూచన

సమాజంలో వస్తోన్న మార్పుల కారణంగానే ఈ మధ్య కాలంలో 'హనీమూన్ హత్య' లాంటి కేసులు వెలుగుచూస్తున్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ తరం వాళ్లకు జ్ఞానం పెరుగుతున్నప్పటికీ.. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో తెలియట్లేదని పేర్కొంది. అందుకే వారు మరింత బలహీనంగా మారుతున్నారని తెలిపింది. సోనమ్ రఘువంశీ బెయిల్ అంశంపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

భర్త రాజా రఘువంశీని హత్య చేసిన కేసులో నిందితురాలిగా ఉన్న సోనమ్‌కు సుప్రీంకోర్టు గురువారం బెయిల్ రద్దు చేసింది. ఆమె మూడు వారాల్లో



లొంగిపోవాలని ఆదేశించింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "మారుతున్న సమాజంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ, చికాకు ఎక్కువ. వారు సమస్యలకు తక్షణ పరిష్కారాలను కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఎక్కువ సమాచా[illegible]లో

పేజి 2లో

## అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్

### రాష్ట్ర ప్రభుత్వం – పీఎన్‌బీ ఒప్పందం



●సీఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు
●సైబర్ భద్రత పటిష్టతకు ప్రాధాన్యం
●ఆర్థిక మోసాల అడ్డుకట్టకు నూతన వ్యవస్థ
●పరిశోధనలు, ఆవిష్కరణలకు పెద్దపీట
●డిజిటల్ లిటరసీపై ప్రత్యేక దృష్టి
●సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యం
●డీప్ టెక్నాలజీల కేంద్రంగా అమరావతి

**అమరావతి, జూలై 23 :**
అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పీఎన్‌బీ సీఈఓ అశోక్ చంద్ర సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

**తొలి బ్యాంక్‌గా పీఎన్‌బీ**
దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన మొదటి బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలిచింది.

**సైబర్ భద్రత పటిష్టం**
ఈ హబ్ ద్వారా బ్యాంకింగ్ సేవల్లో సైబర్ భద్రతను పటిష్టం చేయడంతో పాటు ఆర్థిక మోసాలను ముందస్తుగా గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

**ఒకే వేదికపైకి సంస్థలు**
పరిశ్రమలు, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు మరియు ప్రభుత్వ ఏజెన్సీలను ఒకే వేదికపైకి తెచ్చేలా ఈ హబ్ పనిచేస్తుంది.

**నైపుణ్యాల పెంపునకు కృషి**
క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ హబ్ కీలకంగా మారనుంది.

2లో ▶

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

### నాణ్యతలో రాజీపడకుండా సరఫరా

●క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
●అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యూనిఫామ్‌లపై అధికారులతో సీఎం సమీక్షించారు.

విద్యార్థుల యూనిఫామ్‌లు త్వరగా సరఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యార్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారంగా వచ్చే ఏడాది యూనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. పేద పిల్లల కోసం పనిచేస్తున్నామన్న దృష్టితో అధికారులు పనిచేయాలి. వచ్చే ఏడాది జూన్ 2 నాటికే విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. ఇదిలావుంటే క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర తాగు నీటి సరఫరా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పేజి 2లో ▶

## ఎల్ నినో ముప్పుపై హెచ్చరిక

●రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి
●క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు
●ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి
●విత్తన కిట్లు అందించేందుకు ఏర్పాట్లు
●నదుల అనుసంధానంతో సమస్యలకు చెక్



**అమరావతి, జూలై 23 :**
ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు.

పేజి 2లో ▶

## 'నేతన్న సేవ' తో ఆర్థిక దన్ను

●ఏటా 25 వేల ఆర్థిక సాయం
●ఆగస్టు 7న పథకం ప్రారంభం
●50 ఏళ్లు దాటితే పెన్షన్
●ప్రగడ కోటయ్య జయంతి పండుగ
●టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటు

2లో ▶



## అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమే



●జగన్‌కు చట్టంపై అవగాహన లేదు
●అప్పలరాజుపై కేసు సమంజసమే
●కొడుకు నేరాన్ని దాచే కుట్ర
●బాధితులకు కాకుండా నేరస్తులకు అండ
●చట్టం ముందు అందరూ సమానులే

2లో ▶

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు



2లో ▶

●సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు
●48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
●గ్లోబరీనా టెక్నాలజీస్‌పై చేసిన ఆరోపణలను ఖండించిన కేటీఆర్

## రైవాడ ఆయకట్టుకు నీటి విడుదల



2లో ▶

# ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన సీఎల్ వెంకట్రావు...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.



విజయవాడ ఎమ్మెల్యే సుజనా చౌదరిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరిని దుశ్శాలువాతో సన్మానించిన ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. డాక్టర్ సీఎల్‌తో పాటు పాపయ్య ఉన్నారు.

# దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే వెనిగండ్లకు ప్రజల కృతజ్ఞతలు...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.



దశాబ్దాల కలగా మారిన రోడ్డు నిర్మాణాన్ని రూ.89లక్షల ప్రభుత్వ నిధులతో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్మించినందుకు గుడ్లవల్లేరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. జేమ్స్ పేట నుంచి చింతలగుంట, కట్టవాని చెరువు రోడ్డు పురిటిపాడు, చిన్న గొన్నూరు వరకు ఆర్ అండ్ బీ రోడ్డు పనులు గురువారం నుంచి ఆరంభమయ్యాయి. చింతలగుంటకు చెందిన కొండలమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ ఈడే విష్ణు వెంకట మోహనరావు(మోహన్)తో పాటు స్థానికులు ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు.

# వన మహోత్సవ కార్యక్రమం చేపట్టిన దాంపూర్ గ్రామ సర్పంచ్

జన సముద్రం న్యూస్ : మంచిర్యాల జిల్లా , భీమారం మండల ప్రతినిధి జూలై 23



దాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటిలో ఇంటికి ఒక్క మొక్క నాటాలని పచ్చదనాన్ని పెంచాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎండాకాలంలో ఎండ తీవ్రతను తగ్గించాలంటే చెట్లు ఎంతగానో దోహదపడతాయి అని సర్పంచ్ చేగొండ కొమురయ్య గారు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ గారు వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# ఈ తరానికి ఓపిక తక్కువ..

## 'హనీమూన్ హత్య' కేసులో సుప్రీం వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

అందులో షేర్ అవుతున్న వాటిని నమ్మి దాన్నే జ్ఞానం అనుకుంటున్నారు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

మేఘాలయ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "ఈ మధ్య హనీమూన్‌కు వెళ్తోన్న భర్తలు బాడీగార్డులను వెంట తీసుకెళ్తున్న కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల బంధంలో ఒకరిపై ఒకరికి ఉండే నమ్మకం క్రమంగా క్షీణిస్తోంది. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఇలాంటి సమస్యను మెరుగ్గా పరిష్కరించేవి" అని పేర్కొన్నారు.

మెహతా వ్యాఖ్యలతో ఏకీభవించిన ధర్మాసనం.. "ఉమ్మడి కుటుంబంలో పెరిగినప్పుడు పెద్దవాళ్లను చూసి పిల్లలు సర్దుకుపోయే మనస్తత్వాన్ని నేర్చుకోగలుగుతారు. నిరాశను ఎలా జయించాలో తెలిసొస్తుంది. కానీ, నేడు అన్నీ చిన్న కుటుంబాలే. అలాంటి వాతావరణంలో పెరిగిన వారు చిన్న చిన్న వాటికే ఏడుస్తున్నారు. నచ్చినది దొరక్కపోతే విపరీతమైన ఆందోళనకు గురవుతున్నారు. ఈ మధ్య ఓ హోటల్‌లో చిన్నారి ఏడుస్తుంటే.. తల్లిదండ్రులు మొబైల్ ఇచ్చి ఊరుకోబెట్టారు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. భావోద్వేగాలను నియంత్రించాల్సిన సమయంలో గ్యాడ్జెట్లతో సర్దిచెప్తున్నారు" అని విచారం వ్యక్తం చేసింది.

# విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు – రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

నీట్ పేపర్ లీకేజీలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలకు మద్దతుగా నిలవాలని విపక్ష కూటమి నిర్ణయించింది. రాహుల్ గాంధీ నివాసంలో భేటీ అయి చర్చించిన కూటమి నేతలు.. విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గాంధీ స్మృతి కేంద్రం వద్దకు చేరుకొని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నివాళులు అర్పించారు.

అంతకుముందు.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాహుల్, ప్రియాంక సహా విపక్ష నేతలు బస్సుల్లో బయలుదేరగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాహుల్ నివాసం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు ఒంటరి వారు కాదని, వాళ్లకు అండగా ఉంటామని ప్రకటించారు.

# అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమే

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 23:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి రాజకీయాలపై, చట్టంపై కనీస అవగాహన లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. గురువారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీదిరి అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమేనని, ఆయనను అమాయకుడని చెప్పడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు.

**నేరాన్ని కప్పిపుచ్చే కుట్ర**

సీదిరి అప్పలరాజు కొడుకు బైక్‌ను వేగంగా తోలి గొర్రెల కాపరి మరణానికి కారణమయ్యాడని పేర్కొన్నారు. తన కొడుకుని రక్షించుకునేందుకు మరొక అమాయక కుర్రాడి చేత దొంగ రిపోర్ట్ ఇప్పించి, సాక్ష్యాలను మాయం చేసేందుకు అప్పలరాజు కుట్ర పన్నారని వివరించారు. దర్యాప్తులో నిజం తేలడంతోనే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు.

**నేరస్తులకు అండగా జగన్**

తప్పు చేసిన వారిని ఖండించాల్సింది పోయి జగన్ నేరస్తులకు వత్తాసు పలకడం విచారకరమని మండిపడ్డారు. ప్రమాదంలో చనిపోయిన బీసీ కుటుంబానికి పరామర్శ అందించకుండా, అక్రమాలకు పాల్పడిన అప్పలరాజుకు మద్దతు తెలపడం ఆయన నైజానికి నిదర్శనమని తెలిపారు.

**చట్టం ముందు అందరూ సమానులే**

తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనని, ప్రతి విషయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని లాగడం తగదని హితవు పలికారు. నేరస్తులను వెనుకేసుకొచ్చే విధానాలను ప్రజలు అంగీకరించరని, జగన్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. గ్లోబరీనా టెక్నాలజీస్ అంశంలో చేసిన ఆరోపణలపై 48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

"ఎలాంటి ఆధారాలు లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేశారు. గ్లోబరీనా సంస్థతో నాకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు, యాజమాన్య హక్కులు లేవు. గ్లోబరీనా నా బినామీ కంపెనీ అనడం.. సీబీఎస్ఈ కాంట్రాక్టులు ఇప్పించాననడం పూర్తిగా అవాస్తవం. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉంటూ నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు. రాజకీయ లబ్ధికోసమే నా ప్రతిష్ఠను దెబ్బతీసేలా దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేశారు. గడువులోపు క్షమాపణ చెప్పకపోతే సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావా వేస్తాం" అని కేటీఆర్ అన్నారు.

# రైవాడ ఆయకట్టుకు నీటి విడుదల

మొదటి పేజీ తరువాయి

దేవరాపల్లి(అనకాపల్లి): ఖరీఫ్ వరి సాగుకు సంబంధించి రైవాడ ఆయకట్టుకు జలాశయం నుంచి 250 క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా 100, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల దిగువకు వదిలారు. జలాశయంలో నీటి నిల్వ తక్కువ ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులను కోరారు. నీటి విడుదలకు ముందు గంగాదేవికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కెలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం డీఈఈ సత్యం నాయుడు, సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

మొదటి పేజీ తరువాయి

జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు విలీన మున్సిపాలిటీల్లోనూ తాగు నీటి సరఫరాలో ఏకరూపత ఉండాలని చెప్పారు. రానున్న 50 ఏళ్ల అవసరాలకు తగినట్లు మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా, సీవరేజీ బోర్డు పరిధిలోని పనులపై ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం నెలకొనడంతో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న తాగునీటి వనరులను అనుసంధానించా లని చెప్పారు. ఏదైనా కారణాలతో ఒక సోర్స్ నుంచి నీరు సరఫరా కాకపోయినా మరో సోర్స్ నుంచి వచ్చే నీటిని ఆయా ప్రాంతాలకు సరఫరా చేసేందుకు అనుసంధానత ఉపయోగపడుతుందని అన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో అనేక సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో మూడు నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, ఇక ముందు ఆ పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆయా ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తాగునీటి సరఫరా పనులను ఏడాదిన్నరలోపు కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులకు తేల్చిచెప్పారు. ఎస్టీపీల నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. ఎస్టీపీల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే వాటిని వేగంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని చెప్పారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులు, ఎస్టీపీల నిర్మాణ పనుల ప్రగతిపై ప్రతి నెల తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి తెలుసుకునేందుకు వీలుగా డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పరిశ్రమలు, వివిధ నిర్మాణ పనుల్లో గ్రే వాటర్ వాడేలా నిబంధనలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ , జల మండలి ఎండీ కె అశోక్ రెడ్డి , జేఎండీ మయాంక్ మిట్టల్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తమ్మినేని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

అమరావతి: మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.




శ్రీకాకుళంలో రూ.4 కోట్ల విలువైన భూకబ్జా కుట్ర కేసులో తమ్మినేని, ఆయన భార్య వాణి, కుమారుడు వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ నిందితులుగా ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. తమ్మినేని తరఫున న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. ఈ అంశంపై ఈనెల 27న హైకోర్టు తీర్పు వెలువరించనుంది.

# అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్



మొదటి పేజీ తరువాయి

**డిజిటల్ లిటరసీ పెంచాలి**

అమరావతిని డీప్ టెక్నాలజీల కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని సీఎం పేర్కొన్నారు. వినియోగదారులలో డిజిటల్ లిటరసీని పెంచేందుకు ప్రభుత్వాలు, బ్యాంకులు కలిసి పనిచేయాలని పీఎన్‌బీ ఉన్నతాధికారులకు సూచించారు.

**సురక్షిత బ్యాంకింగ్ సేవలు**

డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేలా క్వాంటం టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ భద్రత అందించాలని సీఎం కోరారు. డిజిటల్ బ్యాంకింగ్‌ను పటిష్టం చేసేందుకే ఈ హబ్ ఏర్పాటు చేస్తున్నామని పీఎన్‌బీ సీఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఎల్ నినో ముప్పుపై హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

**ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు**

ఈ ఏడాది ఆగస్టు తర్వాత ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని, సాధారణం కంటే 51 శాతం వర్షపాతం తగ్గే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించినట్లు తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున బోర్లు వేయవద్దని కోరారు. రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తన కిట్లు అందిస్తామని స్పష్టం చేశారు.

**నదుల అనుసంధానంతో ప్రయోజనం**

గోదావరి, కావేరి నదుల అనుసంధానం వల్ల పలు రాష్ట్రాలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారని తెలిపారు. జల వనరుల క్రమబద్ధీకరణ ద్వారా తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రతిపాదనపై సానుకూలంగా ఉందని వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్‌గా భోగాపురం విమానాశ్రయం**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెప్పారు. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కెఎస్. విశ్వనాధన్ పాల్గొన్నారు.

# 'నేతన్న సేవ'తో ఆర్థిక దన్ను

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 23 :**

రాష్ట్రంలో చేనేత కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా 'నేతన్న సేవ' పథకానికి శ్రీకారం చుడుతున్నామని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకం ద్వారా ఏటా 51,952 మందికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు.

**సంక్షేమ పథకాలతో లబ్ధి**

చేనేతలకు ఉచిత విద్యుత్, ఎన్టీఆర్ భరోసా కింద రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.81,640, మరమగ్గం నేతన్నలకు రూ.94,000 లబ్ధి చేకూరుతోందన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తూ, ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీతో ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు.

**ప్రగడ కోటయ్య జయంతి**

ఈ నెల 26న చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య జయంతిని చీరాలలో రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు తెలిపారు. చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రవ్యాప్తంగా టెక్స్‌టైల్స్ పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

**హామీల అమలుపై స్పష్టత**

గత ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకుందని అన్నారు. చంద్రబాబు పాలనలోనే చేనేత రంగానికి స్వర్ణయుగం సాధ్యమవుతుందని మంత్రి సవిత తెలిపారు.

# జనసముద్రం న్యూస్ వార్తకు స్పందన..!!

మొదటి పేజీ తరువాయి

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 23 జనసముద్రం న్యూస్




తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఉ ముక్క వారి పల్లి గ్రామపంచాయతీలో విపిజి రాంజీ ఉపాధి హామీ 125 రోజులు పని దినాల పెంపు కార్యక్రమం క్షేత్రస్థాయిలో జరిగినది... ఈ కార్యక్రమానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వీ పి జి రామ్ జి ఉపాధి హామీ పథకం.. ఈ వేడుకల్లో భాగంగా నాటిన.. "నేను-మన చేను".. మొక్కల పట్ల స్థానిక అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీసింది.. పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రభుత్వ ఉన్నత ఆశయానికి క్షేత్రస్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారు.. నేతలు స్వయంగా నాటిన మొక్కలకు కనీసం రక్షణ, నీరు లేకపోవడం వల్ల పచ్చని చెట్లు చనిపోవడం జరిగిందంటూ..." జన సముద్రం న్యూస్" లో ఆర్టికల్ రాయడం జరిగినది.. ఈ వార్తకు స్పందించి అధికారులు చనిపోయిన చెట్లు స్థానంలో పచ్చని చెట్లు నాటి వాటికి రక్షణ కల్పించడం జరిగింది.. అంతేకాక క్షేత్ర స్థాయి అధికారులు కిందిస్థాయి అధికారులను మందలించడం..!! ఇద్దరు అధికారులపై వేటు అంటూ వినికిడి..? ఎటికేలకు మొక్కల సంరక్షణ కాగితాలికే పరిమితం కాకుండా ఈ బృహత్తర కార్యక్రమాన్ని తగు రీతిలో తీసుకెళ్లాలంటూ పై అధికారులు కిందిస్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది అంటూ చెప్పుకొచ్చారు.. అంతేకాక ఈ కార్యక్రమంలో సహాయపతక సంచాలకులు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ముత్తంగి రావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహన్ సహాయ కార్యక్రమం అధికారి ధనంజీ రావు సాంకేతిక సలహాదారుడు వేణుగోపాల్, సాంకేతిక సహాయకులు శివప్రసాద్, క్షేత్ర సహాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు అంటూ చెప్పుకొచ్చారు..ఏపీఓ మృత్యుంజయ రావును వివరణ కోరగా:-జనసముద్రం న్యూస్ లోవచ్చిన శీర్షిక ఆధారంగా నేను ఎంపీడీవో గారు వెళ్లి పరిశీలించాము చనిపోయిన మొక్కలు స్థానంలో మరో మొక్కలు నాటి వాటికి రక్షణ మరియు నీటిని అందజేసి క్రింది స్థాయి అధికారులను మందలించడం జరిగింది అంటూ చెప్పుకొచ్చారు..!!

# కరువు పరిస్థితులు..

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మంత్రి పొన్నం సమీక్ష

--పాల్గొన్నమూడు జిల్లాల కలెక్టర్లు

**జనసముద్రం న్యూస్, సిద్దిపేట, జూలై 23: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం కాంప్లెక్స్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలాలలో ఎల్ నినో ప్రభావం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,హుస్నాబాద్ పీఠభూమి ప్రాంతం ఇక్కడ మామలు సమయాల్లోనే వర్షాలు ఇబ్బందులు ఉంటాయని చెప్పారు.అయితే ఈసారి ఎల్ నినో నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకునేలా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సమస్య రాకముందే ఏం చేయాలనేదనిపై దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు.

వచ్చే జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారని,

ఇప్పటికే ఈ విపత్తు పై అన్ని జిల్లాల్లో ఇంచార్జి మంత్రుల ద్వారా సమీక్షలు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రతి డిపార్ట్మెంట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు.

ఎల్ నినో పై ప్రజలను అప్రమత్తం చేయడానికి నియోజకవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు.

సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ లలో చురుగ్గా పనిచేసే కలెక్టర్లు ఉన్నారని తెలిపారు.ఎల్ నినో పరిస్థితిని సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆయన కలెక్టర్లను కోరారు.ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం అధికారుల బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.కరువు తీవ్రత ఉంటే తాగునీరు, సాగునీరు, పశు గ్రాసం పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.ఈ ప్రభావం నుండి కొంత తట్టుకోవాలంటే రైతులు మొక్కజొన్న, పప్పుదినుసులు ముఖ్యంగా కందులు, చిరుధాన్యం తదితర ఆరుతడి పంటలు పండించేల అధికారులు అవగాహన కల్పించాలని మంత్రి కోరారు.దగ్గరలోనే నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉందని, రైతులతో తక్కువ నీటితో పండించే ఆయిల్ ఫామ్ పంట వేయించాలని సూచించారు.

ఒక ఊరిలో 100 నుంచి 200 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంట వేయిస్తే ఆ ఉరికి 5 లక్షల రూపాయల అందిస్తామని ఇదివరకే ప్రకటించినట్లు వివరించారు.వర్షాభావ ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటాయని, వి బి జి ఆర్ ఏ ఎం జిపథకం ద్వారా ఇంకుడు గుంతలు తప్పక త్రవ్వించాలని కోరారు.రైతులకు అర్థమయ్యేలా వర్షాభావ పరిస్థితులను సైంటిఫికంగా చెప్పాలని ఆయన కోరారు.వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్ నినో ప్రభావంను దృష్టిలో పెట్టుకొని పండించాల్సిన పంటలగురించి రూపొందించిన కరపత్రాలను రైతులకు అందించి వివరించాలని కోరారు.మార్కెటింగ్ సౌకర్యం ఉన్న కూరగాయల సాగు పై రైతులను ప్రోత్సహించాలని అధికారులను కోరారు.

3 జిల్లాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా అందుబాటులో ఉన్నా నీటివనరులను సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్దంగా త్రాగునీటి సరఫరా చెయ్యాలని సూచించారు.

త్రాగునీరు వృధా కాకుండా పర్యవేక్షణ చెయ్యాలని కోరారు.ఎల్ఎండి నుండి నియోజకవర్గానికి నిరంతరాయంగా త్రాగునీటిని సరఫరా చెయ్యాలని సూచించారు.గ్రౌండ్ వాటర్ లెవెల్ వివరాలను ప్రతీ వారం రోజుల కొకసారి అందించాలని కోరారు.మండలాల వారిగా పాడిపశువులను పెంచుకోవడానికి అర్హత ఉన్న రైతులనుండి దరఖాస్తును స్వీకరించి జాబితాను అందిస్తే అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పాడిపశువుల యూనిట్లు అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విబిజి రామ్ జీ పథకం , తెలంగాణ జలసిరి పథకాల ద్వారా ఫాంపాండ్స్ నిర్మాణం చేసి నీటి సంరక్షణ చేపట్టి భూగర్భ జలాలను పెంచుతూ రైతులకు ఆ నీటితో లబ్ధికలిగేలా పనులు చేపట్టాలని ఆయన అన్నారు .ఇంకుడు గుంతలను కూడా విరివిగా చేపట్టాలని,విద్యుత్ సమస్య రాకుండా సరఫరా చెయ్యాలని చెప్పారు.గ్రామాలలో గ్రామపంచాయతీ అధికారులు విద్యుత్ శాఖ అధికులకు సహకారంతో విద్యుత్ వృధా కాకుండా పొదుపుగా వాడేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఎల్ నినో సమస్య ను జాతీయ విపత్తుగా గుర్తించుకునేలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.





కేంద్ర బృందాలు వస్తె సమస్యలను వివరించాలని,అధికారులు సిబ్బందితో. సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మంజూరు అయి ప్రారంభం కాని పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు.గత ఏడాది శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.ఏడాది కాలంలోనే ఇప్పుడు భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయిని, పీజీ మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

కరీంనగర్ హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.అక్కన్న పేట హుస్నాబాద్ విస్తరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

హుస్నాబాద్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు తంగలపల్లి గ్రామాల్లో వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు3 వేల ఎకరాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని,భైరవ స్వామి ఆలయం, సర్వాయి పాపన్న కోట ఉందని,అక్కడే ట్రెక్కింగ్ నిర్వహిస్తామని వివరించారు.

పంట పొలాలు సాగు నీరు రావాలంటే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడమే లక్ష్యంమని వెల్లడించారు.

కాలువల భూసేకరణ కు 250 కోట్లు మంజూరు అయ్యాయని, భూసేకరణ పై మూడు జిల్లాల కలెక్టర్ల తో సమావేశం నిర్వహించామని,ఇప్పుడున్న పరిస్థితుల్లో నియోజకవర్గంలో తాగునీరు అత్యంత అవసరం అని అన్నారు.ఏప్రిల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ లు అధికారులు వరి వేయవద్దని అవగాహన కల్పించినా ,కొంత మంది రైతులు వరి వేస్తున్నారని, దీనివల్ల పంటలు ఎండి నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అందుకనే ఆరుతడి పంటలను వేసుకునేలా వ్యవసాయాధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఉండాలని ,ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఉండాలని స్పష్టం చేశారం. గతంలో రేషన్ కార్డులు కోసం ఎదురు చూసిన పరిస్థితి ఇప్పుడు అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాట్లు మంత్రి పొందం ప్రభాకర్ ప్రకటించారు.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలని ఆయన ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తెచ్చారు.

హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చడానికి గత ఏడాది గవర్నర్ గారు స్టీల్ బ్యాంక్ ప్రారంభించారుని గుర్తు చేశారు.విజయవంతంగా అమలు జరుగుతుంది ప్రతి గ్రామంలో 13 రకాల వస్తువులతో 300,400,500 వస్తువులు ఇవ్వడం జరిగిందని అన్నారు.300 కి పైగా హోటల్స్ కి స్టీల్ గ్లాస్ అందించడం జరిగింది. ఎక్కడ ప్లాస్టిక్ లు వాడకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.నియోజకవర్గం అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండేలా అగ్రగామిగా నిలబెట్టేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని కోరారు.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ:-

ఇలాంటి ఎల్ నినో క్రిటికల్ పరిస్థితిని రైతులకు అవగాహన కల్పిస్తూ, వరి సాగును తగ్గించి ఆరుతడి పంటలు పండించేలా మోటివేట్ చేస్తూ వ్యవసాయ శాఖ ద్వారా కంటింజెన్స్ నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే వాటిని క్షేత్రస్థాయిలో అమలు నిమిత్తం రైతువేదికల ద్వారా అవగాహన కల్పించామని వివరించారు..

ఆదర్శ గ్రామ సర్పంచి, రైతులు, గ్రామ పెద్దల సమక్షంలో రైతులతో సమావేశాలు నిర్వహించి రైతులను కార్యోన్ముఖులనుగా చేస్తున్నట్లు వెల్లడించారు.పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తూ పాల ఉత్పత్తుల ద్వారా రైతులు ఆదాయాన్ని గడించాలని సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఫామ్ పాండ్స్ నిర్మించుకునేలా మోటివేట్ చేస్తామని చెప్పారు.పశువుల పశుగ్రాసం కొరత రాకుండా గ్రామాల వారిగా పశువుల సంఖ్య కు అనుగుణంగా కొంత పచ్చగడ్డిని పండించేలా పశుసంవర్ధక శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.క్షేత్రస్థాయి అధికారయంత్రాంగం ఎల్లపుడు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించేలా పర్యవేక్షణ చేస్తామని చెప్పారు.

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయి మాట్లాడుతూ

పంటమార్పిడి చేయాలని రైతులను ప్రోత్సహిస్తున్నాట్లు వివరించారు.

త్రాగునీరు ఎల్ ఎం డి , ధర్మసాగర్ మానిటర్ చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే 30 శాతం తక్కువ వస్తుందని,గ్రామాల వారిగా ఇబ్బంది రాకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

నీటి సంరక్షణ పనులు పగడ్బందీగా చేపట్టుతున్నట్లు వివరించారు

కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ..

పంటల మార్పిడిని ప్రోత్సహిస్తూ రైతు వేదికల ద్వారా రైతులను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు.ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి వ్యవసాయ ఉద్యానవనం శాఖల ద్వారా విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించామని వివరించారు.

మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారుల సమన్వయంతో త్రాగునీటి సమస్య రాకుండా మండల లెవెల్ ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్తక, రెవెన్యూ, మున్సిపల్, గ్రామీణ అభివృద్ధి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, గ్రౌండ్ వాటర్, పంచాయతీ రాజ్, ప్రణాళిక, విద్యుత్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓటర్లను తొలగించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలి

•కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్లు మున్సిపాలిటీలో బోగస్ ఓటర్లను, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా ఓటరు జాబితాలో నమోదైన వారి పేర్లను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అమనగల్లు మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్. మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంలతో. కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం



నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా నివాసం లేని వారు, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా నమోదు చేసుకున్న వారి పేర్లను సమగ్రంగా పరిశీలించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి ఈ వినతిపై సానుకూలంగా స్పందించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమగ్ర పరిశీలన నిర్వహించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ అనిత విజయ్, జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, కొండల్ రెడ్డి, అలీమ్ నాజర్ రాష్ట కార్యదర్శి ఫరీద్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధనా పద్ధతులతో అత్యుత్తమ ఫలితాలు : జిల్లా విద్యాశాఖ అధికారిని డి. వాసంతి.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూలై 23.**

ఉపాధ్యాయులు తాము శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి సూచించారు. ఈ మేరకు గురువారం ఆమె పినపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఇన్ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకుంటున్న అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. శిక్షణ జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డి ఈ ఓ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో నైపుణ్యాలను ఈ శిక్షణ ద్వారా పెంపొందించుకొని వాటిని తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు




వేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉంటేనే ఆ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు ప్రాథమిక స్థాయి విద్యలో బలమైన పునాది ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ పరిధిలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు అన్ని సబ్జెక్ట్ లలో కనీసం 80 శాతానికి తగ్గకుండా ఫలితాలు రాబట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి టి. మాధవరావు, ఆర్ పి లు రాజేశ్వరరావు, కృష్ణయ్య, బాబురావు, షాలిని, సీఆర్పీలు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి : డిపిఓ అనూష.

• పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మల్లారం గ్రామపంచాయతీ.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గ ప్రతినిధి,జులై 23.**

పినపాక మండలంలోని మల్లారం గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్ట్గా ఎంపిక చేసిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) అనూష గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, పారిశుధ్య పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మల్లారం గ్రామపంచాయతీని ఇతర గ్రామాలకు మోడల్గా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డిపిఓ ఆదేశించారు. గ్రామంలో ప్రతిరోజూ చెత్త సేకరణ కచ్చితంగా జరగాలని, తడి-పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను, పన్నుల వసూళ్ల పురోగతిని తనిఖీ చేశారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, కంపోస్ట్ యార్డులను పూర్తిస్థాయిలో



అందుబాటులోకి తీసుకురావాలని అనూష ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే ఇతర గ్రామపంచాయతీలకు కూడా మల్లారం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు భాగస్వాములై గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దండేపల్లి వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ఎల్కతుర్తి జులై 23(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో వడ్డెర సంఘ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు గొల్లేన ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సంఘ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.ఈ సందర్భంగా గొల్లేన సదీని దండేపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, గ్రామ శాఖకు చెందిన ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరా రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బొంత రమేష్, టౌన్ అధ్యక్షులు ఓర్సు కుమారస్వామి, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి అల్లేపు



ప్రశాంత్తో పాటు మండల, గ్రామ నాయకులు మరియు వడ్డెర సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లేన సదీతో పాటు కార్యవర్గ సభ్యులకు నాయకులు, సంఘ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వారి సమర్థ నాయకత్వంలో దండేపల్లి గ్రామ వడ్డెర సంఘం మరింత బలోపేతమై, సంఘ అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కీసర డివిజన్ 1,పరిధిలోని కీసర గ్రామంలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ..





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర డివిజన్ పరిధిలోని కీసర గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎంఆర్ఓ యాదగిరి రెడ్డీ కీసర గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలని, అలాగే వివరాలలో ఏవైనా మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని వెంటనే నమోదు చేయించుకోవాలని ప్రజలను కోరుతూ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కీసర డివిజన్ 1 కాంగ్రెస్ అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డీ, మాజీ వార్డ్ సభ్యుడు ముద్దం వెంకటేష్,రామారం సుజాత, బిఎల్ఓ భాగ్య, డీజే సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు మంచి స్పందన తెలిపారు.

# నేడే డయల్ యువర్ డిఎం

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 23 జూలై**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఈ రోజున మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:00 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కంటోన్మెంట్ డిపో మేనేజర్ కవిత ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు సూచనలు మరియు ఫిర్యాదులను మా దృష్టికి తీసుకురావాలనీ తద్వారా ఆర్టీసీ సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని



కోరారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబరు 9959226143 చేయగలరని తెలిపారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు వెన్న రాజుకు ఘన సన్మానం

**ఎల్కతుర్తి, జూలై 23(జనసముద్రం)**

హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెన్న రాజును ఎల్కతుర్తి మండల జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పప్పుల గంగాధర్ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పప్పుల గంగాధర్ మాట్లాడుతూ, వెన్న రాజు నాయకత్వంలో హుస్నాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం



చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలని పేర్కొన్నారు.వెన్న రాజు మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాచెర్ల మల్లయ్య, మాచెర్ల మల్లేశం, మాచెర్ల శ్రీనివాస్, మాచెర్ల నరేష్తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని వెన్న రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23, 2026:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలత తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియ




వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి మండలంలోని గ్రామపంచాయతీల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతిరోజు పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ఉద్యోగులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి పనిని బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అత్యవసర విభాగం, సామాజిక వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఓ.పి. రిజిస్టర్ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, ధాన్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన కమిషనర్ రాఘవేందర్ రెడ్డి.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



గురువారం ఆమనగల్ మున్సిపాలిటీ కమల నగర్ లో మున్సిపాలిటీ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి. కౌన్సిలర్ అనూష శ్రీశైలం. తో కలిసి పాఠశాలను సందర్శించి న మునిసిపల్ చెర్మన్ పత్య నాయక్ పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి సమస్యను పరిష్కరిస్తామని ఉపాధ్యాయులకు చెప్పిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు కౌన్సిలర్ మహేష్ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన ట్రాఫిక్ ఎస్ఐ..




**జనసముద్రం న్యూస్, జగిత్యాల జిల్లా, జూలై 23:**
జగిత్యాల పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేయడం వలన జగిత్యాల పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు.. అంతేకాకుండా ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు.. వీటన్నిటికీ స్వస్తి పలకాలని భావించిన పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారితో చేస్తున్న వారితో మాట్లాడి రోడ్డుపై వస్తువులు పెడుతూ వ్యాపారం చేయడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.. రోడ్డు ఇరుకుగా మారడం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.. అసలే పట్టణం జిల్లా కేంద్రంగా మారింది వివిధ రకాల పనుల కోసం జిల్లాలోని నలుమూలల నుండి ప్రజలు పట్టణానికి వస్తున్నారు. పట్టణ వాసులతోనే కాకుండా వచ్చిపోయే వారితో కూడా ట్రాఫిక్ పెరుగుతుంది.. కావున వ్యాపారస్తులు సహకరించాలని వారికి సూచించారు.. ఇలా ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది మరియు ప్రమాదాలు కూడా నివారించవచ్చు.
.. అందువలన ఎవరు కూడా రోడ్డును ఆక్రమించి వ్యాపారం నిర్వహించకూడదని కావున రోడ్డుపై కాకుండా వెనక్కి జరిగి వస్తువులు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని సూచించారు..
అందుకు సానుకూలంగా స్పందించిన అనేక రకాల వ్యాపారస్తులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ స్వచ్ఛందంగా తమ యొక్క వ్యాపార సామాగ్రిని వెనక్కి పెట్టుకోవడం జరిగింది. ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ స్వచ్ఛందంగా తమ వ్యాపార సామాగ్రిని వ్యాపారస్తులు పెట్టుకొని మద్దతు తెలపడం పట్ల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ను జగిత్యాల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు

## ఎల్కతుర్తిలో కాంగ్రెస్ నిరసన.. విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన ముప్పు శ్రీనివాస్

**ఎల్కతుర్తి, జూలై 23(జనసముద్రం)**
ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ నువ్వు ఎప్పుడు చెప్పా పేపర్ లీక్ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను, అలాగే ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం, అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ప్రశ్నిస్తే వారిపై లాఠీలు ప్రయోగించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కును అణచివేయడం సరైంది కాదన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్



గాంధీ విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, అలాంటి నాయకుడిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై చేసే పోరాటాన్ని ఎలాంటి నిర్బంధాలతోనూ ఆపలేరని అన్నారు. నీట్ పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై నిష్పాక్షిక విచారణ చేపట్టాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, దండేపల్లి సర్పంచ్ సంపత్, జిల్లుల సర్పంచ్ రాజు, గోలి రాజేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ బక్కి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

## ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ధర్నా సంఘీభావం తెలిపిన ముఖేష్ ఖన్నా




**జన సముద్రంన్యూస్ జగిత్యాల జిల్లా జులై 23**
గత రెండు రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యు జి సి, నీట్, తదితర పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థుల ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎవరు అధైర్యపడవద్దని నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలపై కేంద్రం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ఈ అంశంపై పార్లమెంట్లో చర్చించాలని దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వదిలేది లేదని నీట్ పేపర్ లీకేజ్ అయిందన్న బాధలో ఆత్మహత్య చేసుకున్న 12 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కరికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీ జరగకుండా చూడాలని, విద్యార్థుల మీద ఎలాంటి కేసులు బనాయించవద్దని లేని పక్షంలో కాంగ్రెస్ సేవాదళ్ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు

## ఎస్.ఐ.ఆర్ ,లో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23, 2026: మంచిర్యాల**
జిల్లాలో ఎస్.ఐ.ఆర్, కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమమంచిర్యాలకార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ దాదాపు 90 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన మొత్తాన్ని నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అనామోలీస్ ఎక్కువగా ఉన్నాయని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నోటీసుల విషయంలో ఓటర్లు కంగారు పడవలసిన అవసరం లేదని, నోటీసులో పేర్కొన్న ధ్రువపత్రాలను సమర్పించడం ద్వారా ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు. డబుల్, డెత్, షిఫ్ట్ అయినవారి ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందని, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు అందించని వారిని గుర్తించి బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా బూత్ స్థాయి అధికారులకు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య




**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట జులై 23**
**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 23**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి ప్రాంతంలో పిట్ల బాలయ్య, తండ్రి రాజయ్య, వయస్సు (52) సంవత్సరాలు, కులం ముదిరాజ్, గ్రామం గొల్లపల్లి అను అతను పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగ, ఫిర్యాది కొడుకు పిట్ల వంశీ, వయస్సు 25 సంవత్సరాలు అను అతను కూలి పని చేసుకుని జీవిస్తాడని, నిన్న అనగా తేదీ 22.07.2026 రోజున సాయంత్రం సమయంలో ఫిర్యాది భార్య పిట్ల భారతి కి మరియు పిర్యాది కొడుకు పిట్ల వంశి కి చిన్న గొడవ కాగా వంశీ కోపంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి రాత్రి 10 గంటలకు తిరిగి వచ్చి ఇంట్లో పడుకున్నాడని, 23/7/2026 రోజున ఉదయం 6 గంటల సమయంలో బాలయ్య తన కొడుకు రూమ్ లో కి వెళ్లి చూసేసరికి వంశీ సీలింగ్ ఫ్యాన్ హుక్ కు ఉన్న ఇనుపరాడుకు నైట్ ప్యాంటు తో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించగా, గ్రామస్తుల సహాయంతో కిందికి దింపి చూసేసరికి అప్పటికే వంశీ చనిపోయి ఉన్నాడని వంశీని తన తల్లి తిట్టినదని మనస్థాపం చెంది మరణించినాడా లేదా మరే ఏదైనా కారణంతో చనిపోయినాడ అని బాలయ్య ఇచ్చిన దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినదని తెలిపినారు

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాచర్ల రూరల్ సీఐ ఎస్.వేణును ఘనంగా సత్కరించిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 23;**



ఇటీవల మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సిఐ) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.వేణు ను గురువారం మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ కార్యాలయం నందు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవేర్నెస్ ఆర్గనైజేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు ఆయనను శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. మాచర్ల రూరల్ కు యంగ్ డైనమిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఎస్.వేణు బాధ్యతలు చేపట్టటం సంతోషంగా ఉందని అన్నారు. మాచర్ల రూరల్ సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహ పూర్వక సంబంధాలు ఉండే విధంగా చూడాలని, ఎస్సీ ఎస్టీలపై దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నివసించే ప్రాంతంలో యువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, వారు అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని అందుచేత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటువంటి ప్రాంతాలలో చట్టాల పట్ల అవగాహన కలిగే విధంగా, యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని ప్రతినెల చివరి వారంలో గ్రామాల్లో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో పోలీస్ వారు హాజరయ్యే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు. సీఐ వేణు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఆయనను సంప్రదించవచ్చునని ఆయన తెలియజేశారని ప్రసాద్ అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలి

**అపస్ సంఘం నాయకులు**




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై,23**
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల శాఖ కార్యవర్గ సమావేశం లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షుడు కేవీ సుబ్బారాయుడు ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సినటువంటి పెండింగ్ డీఏలను మరియు నూతన పిఆర్సి కమిటీని వేసి 30% ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు జిల్లా మీడియా ఇంచార్జ్ కె వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులుపి.బాలరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు ఓపిఎస్ ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా మిగిలిన సిపిఎస్ ఉద్యోగులకు కూడా ఓ పి ఎస్ ను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె నరసింహులు మండల కార్యదర్శి సాయిచరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సి.ఎం.ఆర్, బకాయిలను తక్షణమే పూర్తి చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23, 2026: మంచిర్యాల

జిల్లాలో సిఎంఆర్ బకాయిలను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గల శ్రీ శివసాయి రాఘవేంద్ర రైస్ మిల్లు, మర్రిగూడ గ్రామంలోని రాజరాజేశ్వరి రైస్ మిల్లులను, దండేపల్లి మండలం లింగాపూర్‌లోని శ్రీ కృష్ణ అగ్రో ఇండస్ట్రీస్, పెద్దపేటలోని భవాని ఇండస్ట్రీస్, కన్నెపల్లిలోని వెంకటేశ్వర పీబీఆర్ఎం, రాధాకృష్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయా మండలాల తహసీల్దార్‌లతో కలిసి పరిశీలించి అధికారులతో వరి ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పెండింగ్




అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ 2025--26 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించిన పెండింగ్ సిఎంఆర్ బియ్యం సంబంధిత పురోగతిని సమీక్షించారు.రైస్ మిల్లులలో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని, నిర్దేశిత గడువులోగా సిఎంఆర్‌ను పూర్తి చేయని పక్షంలో ఆ ధాన్యాన్ని మెరుగైన పనితీరు కనబరిచే ఇతర రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లుల యాజమాన్యాలకు సూచించారు.అనంతరం జన్నారం, దండేపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ఎస్ఐఆర్



ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని, రికార్డులను అనుసరించి 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జన్నారం, దండేపల్లి మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ముసుగులో నీరు గారుతున్న పోరాటం...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.

ఉద్యమకారుల ముసుగులో పోరాటాన్ని నీరు గార్చేందుకు కనీసం లైసెన్సులు కూడా లేనటువంటి కొందరు నాయకులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు వెళ్లటం విడ్డూరంగా ఉందని కౌతవరం శాఖ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ నాయకులు వేమవరపు సత్యనారాయణ, నల్లమోతు సురేష్, నూతులపాటి కష్ణప్రసాద్ ఆరోపించారు. కౌతవరం సబ్ రిజిష్టారు కార్యాలయం ఎదుట గురువారం కొనసాగిన దీక్షలో దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్స్, స్టాంపు వెండర్సు పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి లైసెన్సు పొందనటువంటి దస్తావేజు లేఖరులు ఎలా తమ సంఘ నాయకులుగా పేరు చెప్పుకుంటారని ప్రశ్నించారు. కేవలం తమ ఉద్యమాన్ని పక్కదారి పట్టించేందుకు కొందరు నాయకుల ముసుగులో ప్రభుత్వంతో జరిపిన



చర్చలను నమ్మవద్దని పేర్కొన్నారు. రాష్ట్ర సంఘ నాయకులంటే వారు నిర్ణయం తీసుకునే ముందు అన్ని జిల్లాల స్థాయి సంఘ నాయకులతో సంప్రదించటం కనీస ధర్మం అన్నారు. మూడు రోజులుగా చేసిన ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని నీరుగార్చటం ఒక కుట్రగా భావిస్తున్నామని ఆరోపించారు. ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఆందోళన విరమించడం జరగదన్నారు. ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేస్తూ జారీ చేసిన జీవో 396ను రద్దు చేయాలని కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి -- నీట్ విద్యార్థులపై లాఠీచార్జ్, కాంగ్రెస్ నాయకులపై దాడులను ఖండిస్తూ నిరసన

దర్శి: జులై 23 జన సముద్రం :

ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌ను లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీపై పోలీసులు జరిపిన దాడిని, విజయవాడలోని ఆంధ్రరత్న భవన్పై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆల్ ఇండియా అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ కేకేసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్, దర్శి అసెంబ్లీ ఇన్‌చార్జ్ కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దర్శిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం ముందు కూర్చొని ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
ఈ సందర్భంగా కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల్లో 156 పరీక్షా పత్రాల లీకేజీలు జరగడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఘటనలకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
1997లో ఒడిశాలో పేపర్ లీక్ ఘటనపై అప్పటి ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా ధర్మేంద్ర ప్రధాన్



స్వయంగా రోడ్డెక్కి నిరసన చేసి పోలీసుల లాఠీచార్జ్‌కు గురయ్యారని, కానీ నేడు అదే పేపర్ లీక్‌లపై ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఎక్కించడం బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.
ఢిల్లీలో నీట్ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో పారదర్శకత, న్యాయం కోరిన విద్యార్థులకు సమాధానం చెప్పాల్సింది పోయి లాఠీలతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. "విద్యార్థులపై కారిన ప్రతి రక్తపు బొట్టుకు బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. విద్యార్థులను కొట్టడం కాదు, వారి భవిష్యత్తును కాపాడే నిర్ణయాలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.
గాంధీ కుటుంబానికి లాఠీ దెబ్బలు, రక్తపు చుక్కలు కొత్త కాదని కైపు వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని, లాఠీ దెబ్బలు, దాడులతో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.
అలాగే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై జరిగిన పోలీసుల దాడిని, విజయవాడ ఆంధ్రరత్న భవన్పై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు
అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్‌పై జరిగిన దాడిని కూడా ఖండిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం దుర్మార్గమని, ఇటువంటి చర్యలతో కాంగ్రెస్ పార్టీని భయపెట్టలేరని అన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ నాయకులు ఈ ఘటనలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని, "ఇదే పరిస్థితి మీ పిల్లలకు ఎదురైతే కూడా ఇలాగే మౌనంగా ఉంటారా?" అని ప్రశ్నించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైనం మధు, దర్శి మండల అధ్యక్షులు కరిపిరెడ్డి శ్రీరామరెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షుడు సిరిమల్లె పొలేష్ తదితరులు పాల్గొన్నారు.

# 108 రకాల మూలికలతో మహాహోమం.. ఘనంగా ముగిసిన వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు





చింతపల్లి, జూలై 23 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిసన్నిధిలో శ్రీ వారాహి మాత నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 రకాల పవిత్ర మూలికలతో మహాహోమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూర్ణాహుతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వారాహి మాత ఆశీస్సులు పొందారు. హోమం అనంతరం ప్రత్యేక హారతి నిర్వహించి, తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, నవరాత్రి మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 23;

నర్సరావుపేట పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద సిపిఐ శ్రేణులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో విద్యార్థులు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపడితే నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులు, యువకులు అని చూడకుండా పోలీసులు లాఠీచార్జి చేయటం మరియు విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టడాని సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందని వారన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు నీటి పరీక్ష కోసం వేలాది రూపాయలు ఖర్చుపెట్టి పోటీ పరీక్షకు సన్నద్ధం అయి పరీక్ష అయిన తర్వాత నీట్ పేపర్ లీకేజీ కావటం వలన విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం దేశంలో ఉన్న ప్రజలు, విద్యార్థి, యువత ఒకసారిగా






ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. చనిపోయిన విద్యార్థులు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, భవిష్యత్తులో కూడా పోటీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులపై లాఠీ చార్జి చేసి విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో ఉన్న వారిపై చర్యలు కఠినంగా తీసుకోవాలని లేకపోతే కేంద్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తావని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరావు, సిపిఐ సీనియర్ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ సైదా, రొడ్డ అంజిరెడ్డి,యు. రాజు, దుగ్గి బ్రహ్మ జక్రం బాబు అశోక్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రపాల్ అబ్రహం, సంతోషమ్మ, జమ్మలమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ పంచాయితీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**5 నెలల వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయం**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు**

దొనకొండ జులై 23 జనసముద్రం :

మండల కేంద్రంలో పంచాయితీలో పారిశుధ్య కార్మికులకు 5 నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. ఈరోజు పంచాయితీ కార్మికుల సమావేశం బందెల కోటయ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గత పంచాయితీ కార్యదర్శి పంచాయితీలో పన్నులు వసూలు చేసి ఆ నిధులు ఇతర ఖర్చులకు వాడుకుని పంచాయితీ కార్మికులను మభ్యపెట్టి వేతనాలు ఇవ్వకుండా రిటైర్ అవ్వడం జరిగిందని నెల రోజుల నుంచి కార్మికులు ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి ఇన్ చార్జి కార్యదర్శి చుట్టూ తిరుగుచున్నా వేతనాలు ఇవ్వలేదని, కార్మికుల కుటుంబాలు తిండి, ఖర్చులకు అప్పులు పాలై అప్పులు కూడా ఇచ్చే పరిస్థితులు లేవని కుటుంబాలు పస్తులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 5



నెలల పెండింగ్ వేతనాలు ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఆగష్టు 5వ తేదీ లోపల వేతనాలు చెల్లించక పోతే 6వ తేదీ నుంచి పనులు అపివేసి నిర్వధిక ఆందోళనలు చేస్తామని దినికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు.పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 30వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా ఆందోళనలు జరుపుతున్నామని పంచాయితీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రంగారావు ప్రచార గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండా ఏసు దాసు లూకయ్య ఓర్పు యోహాన్ అల్లూరి దాసు మేరిమ్మ మరియరాణి మార్తమ్మ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 171 జయంతి వేడుక

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై,23

అన్నమయ్య జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ అన్నమయ్య జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కీ శే స్వాతంత్ర సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 171 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ భారతదేశంలో స్వాతంత్ర సమరయోధుల్లో అగ్ర గన్యుడని భారతదేశంలో హిందూ భారతదేశంలో హిందూ సమాజం కోసం ఎనలేని కృషి చేశారని భారతదేశంలో గణేష్ ఉత్సవాలను ప్రారంభించి దేశవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. హిందూ మతాన్ని హిందువుల ఐక్యంగా ఉండాలని ఆయన ఎలుగెత్తి చాటాడు అని పెద్దలు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను ఏ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించాలని అందులో భాగంగా




రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలోని ప్రతి మండలంలోనూ ప్రతి గ్రామంలోనూ గణేష్ ఉత్సవాలను అత్యంత కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించాలన్నారు. గణేష్ ఉత్సవాలలో స్థానిక కళాకారులకు గణేష్ ఉత్సవ కార్యక్రమములలో సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం కల్పించాలని పలువురు పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత ముందుండి భక్తి పారవశ్యంతో హరికథలు,బుర్రకథలు,భజనలు, కోలాటాలు,



చెక్కభజనలు, నాటకాలు, తాళం భజనలు నిర్వహించడం, గోపూజ, కుంకుమ పూజ, ముగ్గుల పోటీలు నిర్వహించి సాంప్రదాయ పద్ధతులను అనుసరించేలా చూడాలన్నారు. ఉత్సవాలలో మహిళలకు అవకాశం కల్పించాలని సాంప్రదాయ దుస్తులతో నిమజ్జనంలో పాల్గొనాలని అత్యధిక డి జె సౌండ్ లను తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, బిజెపి నేతలు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కళాకారులు భక్తులు పాల్గొన్నారు.

# జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.

మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో గురువారం వేకువజామున స్వామివారికి విశేషాభిషేకాలను వేద పండితులు నిర్వహించారు.



భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులను అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో డొల్లా శాంతరాజు మృతి

మొగల్తూరు జూలై 23 జనసముద్రం

మొగల్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో నరసాపురం మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ డొల్లా రత్నంరాజు సోదరుడు కుళాయి ట్యాంకు వాచర్ గా పనిచేస్తున్న డొల్లా శాంతరాజు (46) అనారోగ్యంతో మృతి చెందారు. గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. శాంతరాజు మృతితో మొగల్తూరు మండలం




నక్కవారిపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి విషయం తెలిసిన వెంటనే గ్రామస్థులు, సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శాంతరాజు కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలకు గ్రామానికి చెందిన ప్రజలు, బంధుమిత్రులు, పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై నివాళు లర్పించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి పని కల్పించాల్సిందే...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జులై.23.

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. పనుల డిమాండ్ పెంపు, పనుల ప్రణాళిక మరియు అమలుపై మండల సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇమ్రాన్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి



కుటుంబానికి పని కల్పించే దిశగా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల వారీగా పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన చోట కొత్త పనులను గుర్తించి వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల అమలులో నాణ్యత, హాజరు నమోదు, పనుల పురోగతిని పెంచాలన్న ఆయన పనులను పరిశీలించాలని తెలిపారు. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పరస్పర సమన్వయంతో ఉండాలని కోరారు. ఏపీఓ నత్తా స్ఫూర్తి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.


## విద్యార్థుల ఆందోళనకు మద్దతు: సల్మాన్‌పై ట్రోల్స్.. ఎందుకంటే..?



నీట్ పేపర్ లీకేజీ వివాదంపై ఆందోళన చేస్తోన్న విద్యార్థులకు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. పేపర్ లీక్ అనేది అత్యంత తీవ్రమైన సమస్య అని ఆయన అన్నారు. విద్యార్థులు శాంతియుతంగా చేపట్టిన ఈ ఉద్యమం ద్వారా దేశంలో మంచి విద్యావ్యవస్థ ఏర్పాటవుతుందని ఆశిస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే, ఈ వ్యాఖ్యల అనంతరం సల్మాన్ పై నెట్టింట విమర్శలు వస్తున్నాయి. గతంలో తన తండ్రితో కలిసి ఓ టాక్ షోకు హాజరైన ఆయన.. పేపర్ లీక్ గురించి సరదాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీస్తున్నాయి. అందుకు సంబంధించిన పాత వీడియో ఒకటి వైరల్ అవుతోంది.ఆ టాక్ షోలో సల్మాన్ తండ్రి సలీమ్ మాట్లాడుతూ.. "మా ఇంటికి గణేశ్ అనే వ్యక్తి వచ్చేవాడు. అతడు ఎప్పుడు వచ్చినా అందరూ ఎంతో మర్యాద ఇచ్చేవారు. టీ ఇవ్వండి, కుర్చీ వేయండి.. అని హడావుడి చేసేవారు. దీంతో అతడెవరా అని ఆరా తీశాను. తీరా చూస్తే.. మా ఇంట్లో వాళ్లకు పరీక్ష పేపర్లు లీక్ చేసేవాడని, అందుకే అతడికి అంత మర్యాదలు చేస్తున్నారని అర్థమైంది" అని నవ్వుతూ చెప్పారు. తండ్రి వార్తలకు సల్మాన్ స్పందిస్తూ.. 'మా నాన్న చెబుతోంది నా గురించే' అని సరదాగా అన్నారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుండగా.. సల్మాన్ తీరును కొందరు విమర్శిస్తున్నారు.మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారం రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతోంది. కాక్రోచ్ జనతా పార్టీ మొదలుపెట్టిన ఈ ఆందోళనలకు విపక్షాలు, సినీ ప్రముఖులు మద్దతు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు.

## 'ప్రళయ్'లో కల్యాణి యాక్షన్ స్టంట్స్!

సూపర్ హీరో చిత్రం 'లోకా చాప్టర్ 1: చంద్ర'లో ప్రధానపాత్ర పోషించి తెరపై యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టి సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకుంది మలయాళ తార కల్యాణి ప్రియదర్శన్. గతేడాది ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించిన కల్యాణి.. ఇప్పుడు వరుస చిత్రాలతో బిజీగా ఉంది. ఆమె ఖాతాలో బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించనున్న 'ప్రళయ్' సినిమా కూడా ఉందని హిందీ చిత్రసీమలో ఎప్పట్నుంచో జోరుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కల్యాణి గురించి మరో ఆసక్తికర కబురు వినిపించింది. ఈ చిత్రంలో ఆమె.. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలతోపాటు హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతుందని తెలిసింది. జాంబీ థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ సినిమాకి జై మెహతా దర్శకత్వం వహించనున్నారని ఇటీవల ప్రముఖ నిర్మాత హన్సల్ మెహతా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్స్ పనుల్ని పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాని వచ్చే నెలలో సెట్స్ పైకి తీసుకెళ్లనుందట చిత్రబృందం. దీపావళికి మొదటి షెడ్యూల్ పూర్తి చేసి రణ్‌వీర్ పితృత్వ విరామం తీసుకుంటున్నట్లు సమాచారం. తదుపరిగా కల్యాణి 'లోకా 2'తో పాటు 'జీని', 'మార్షల్' సహా పలు చిత్రాలలో కనిపించనుంది.



## మరోసారి జోడీగా



రవితేజ - డింపుల్ హయాతి కలిసి ఇప్పటికే రెండు చిత్రాల్లో మెరిశారు. ముచ్చటగా మూడోసారి ఈ జోడీ సందడి చేయడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. 'రాజ రాజ చోర', 'శ్వాగ్' చిత్రాల ఫేం హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ ఓ చిత్రం చేయనున్నారు. దిల్‌రాజు నిర్మాణంలో రూపొందనున్న ఈ సినిమాలో శ్రీవిష్ణు మరో కథానాయకుడు. ఇందులోనే రవితేజకు జోడీగా డింపుల్ హయాతి నటించనున్నట్టు సమాచారం. ఆమె ఎంపిక దాదాపుగా ఖరారైనట్టు తెలిసింది. ఇదివరకు 'ఖిలాడి', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాల్లో ఈ జోడీ కలిసి సందడి చేసింది. మరి రవితేజ సరసన డింపుల్ నటిస్తే, శ్రీవిష్ణుకి జోడీగా ఎవరనేది తేలాల్సి ఉంది. ఈ సినిమా కోసం అగ్ర కథానాయిక పూజా హెగ్డేనీ చిత్రబృందం సంప్రదించినట్టు సమాచారం. ఆమె ఓకే అంటే ఈ కలయిక మరింత ఆసక్తికరంగా మారనుంది. వచ్చే నెలలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది.



## 'టాక్సిక్'..పెద్దలకు మాత్రమే: నిర్మాత క్లారిటీ

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్'. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన వీడియోలు నెట్టింట తీవ్ర చర్చకు దారి తీశాయి. మితిమీరిన శృంగార సన్నివేశాలున్నాయంటూ కొందరు పోస్ట్‌లు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా నిర్మాత కె. నారాయణ 'టాక్సిక్' గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇది అన్ని సినిమాల్లాంటిది కాదన్నారు."టాక్సిక్ అనేది చాలా గొప్ప ప్రాజెక్ట్. భారీ స్థాయిలో దీన్ని రూపొందిస్తున్నాం. మేము ఇప్పటివరకు చేసిన చిత్రాలకంటే ఈ కథ భిన్నంగా ఉంటుంది. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమా చూసినప్పుడు కచ్చితంగా దీన్ని ఆస్వాదిస్తారు. గొప్ప చిత్రం తెరకెక్కించారంటూ మమ్మల్ని అభినందిస్తారు. ఆ నమ్మకం నాకుంది. మరో ఆసక్తికర విషయమేమిటంటే.. 'టాక్సిక్' కేవలం పెద్దల కోసం రూపొందించిన ఓ కల్పిత కథ" అని నారాయణ తెలిపారు.ఇక ఈ సినిమాలో నుంచి తాజాగా 'మనసాగదే..' అనే సాంగ్ విడుదలైన విషయం తెలిసిందే. యశ్ (ఘుంఫ్రు), తారా సుతారియా మధ్య తెరకెక్కించిన ఈ సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. దీని గురించి తారా సుతారియా పోస్ట్ పెట్టారు. ఈ పాట మధ్యలో వచ్చే కొన్ని సన్నివేశాలు చాలా అందంగా తెరకెక్కించారని తెలిపారు. ఇక ఈ సినిమాలో ఈమెతో పాటు నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.

## నాతో పనిచేసిన వాళ్లందరూ మంత్రులయ్యారు: బాబీ దేవోల్



హిందీతో పాటు, ఇతర భాషల్లోనూ వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటున్న నటుడు బాబీ దేవోల్ ఆయన ప్రతినాయకుడిగా నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' . గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ విజయ్ అభిమానులను అలరిస్తోంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో బాబీ దేవోల్ సరదా వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాలంలో తనతో పనిచేసి వారందరూ మంత్రులు అవుతున్నారని వ్యాఖ్యానించారు.విజయ్ ప్రచారానికి దూరంగా ఉంటారని ఈ సందర్భంగా బాబీ తెలిపారు "నేను కూడా పెద్దగా ప్రచారాలు చేయను. ఆయన (విజయ్) కూడా శ్రుతిమించిన ప్రచారాన్ని ఇష్టపడరు. మనం చేసే పనే మాట్లాడుతుందని అంటారు. నాక్కూడా అలాగే ఉండటం ఇష్టం. దక్షిణాది నటులతో పనిచేసేటప్పుడు నేనొక విషయాన్ని గుర్తించా. నాతో పనిచేసిన వారందరూ మంత్రులయ్యారు. బాలకృష్ణ 'డాకు మహారాజ్'లో నటించాను. ఆయన సుదీర్ఘంగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. ఇక పవన్‌కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు' చేశా. ఆయన మంత్రి, డిప్యూటీ సీఎంగా అయ్యారు. ఇప్పుడు విజయ్‌తో 'జన నాయగన్' చేశా. ఆయన ఏకంగా సీఎం అయ్యారు" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. సూర్యతో కలిసి చేసిన 'కంగువా' బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయినా, ఆయనతో పనిచేయడం చాలా సరదాగా ఉందన్నారు.

## అభిమానుల ఎదుగుదలే నాపై చూపించే నిజమైన ప్రేమ: చిరంజీవి




"నా అభిమానుల్ని ఇష్టపడతాను. వాళ్లు ఎదిగితే ప్రాణప్రదంగా చూసుకుంటాను. నన్ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ గర్వించేలా ఎదిగారంటే అదే వాళ్లు నాపై చూపించే నిజమైన ప్రేమ అని భావిస్తా. అలాంటి అభిమానుల్ని ఈ వేదికపై చూడటం ఆనందంగా ఉంది" అన్నారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఆయన ముఖ్య అతిథిగా 'చెన్నై లవ్‌స్టోరీ' విడుదలకు ముందస్తు వేడుక బుధవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగింది. కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటించిన చిత్రమిది. శ్రీగౌరీ ప్రియ కథానాయిక. రవి నంబూరి దర్శకుడు. సాయిరాజేశ్, ఎస్.కె.ఎన్ కలిసి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకొస్తోంది.వేడుకని ఉద్దేశించి చిరంజీవి మాట్లాడుతూ "సినిమా పేరు వినగానే చెన్నైతో ఉన్న నా అనుబంధం గుర్తొచ్చింది. ఈ పేరులోనే ఓ మ్యాజిక్ ఉంది. ఈ వేడుకకి రావడానికి ప్రధానమైన కారణం నా అభిమానులే. ఎస్.కె.ఎన్, సాయిరాజేశ్, రవి నంబూరి, కిరణ్ అబ్బవరం సోదరుడు నా అభిమానులు. కిరణ్.. పవన్‌కల్యాణ్ అభిమాని. జీవితంలో ఎదిగిన అభిమానుల్ని చూసి ముచ్చటపడిపోతుంటా. నా అభిమానిగా పరిశ్రమకు వచ్చిన ఎస్.కె.ఎన్ విజయవంతమైన నిర్మాతగా ఎదిగాడు. సాయిరాజేశ్ రెండు జాతీయ పురస్కారాలు పొంది నా అభిమానుల్లో తలమానికంగా మారాడు. రవి నంబూరి తొలి సినిమా ఇది. వీళ్లంతా సాదాసీదా కుటుంబం నుంచి వచ్చినవాళ్లే. కానీ వీరి కలలు అసాధారణంగా ఉంటాయి. అదే ఈ స్థాయికి తీసుకొచ్చింది.ప్రతి ఒక్కరూ కలలు కనాలి, నమ్మకంతో ముందడుగు వేస్తే తప్పకుండా అనుకున్నది సాధిస్తారు. కిరణ్ అబ్బవరం మన పక్కింటి అబ్బాయిలా కనిపిస్తాడు. అతడి లాంటి కొత్త రక్తం పరిశ్రమకి రావాలి. తను మరింత ఉన్నతస్థాయికి చేరాలని కోరుకుంటున్నా.

## బెల్ట్ షాపులలో అక్రమ అదనపు వసూళ్లు దందా వెంటనే ఆపాలి..!.

## -తలారి ,రంగయ్య ఆదేశాల మేరకు ఈనెల 27న త. కార్యాలయం ముట్టడి.



కుందుర్పి , జూలై 23, జనసముద్రం న్యూస్ :

మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త డా , తలారి రంగయ్య వారి ఆదేశాల మేరకు కుందుర్పి మండలంలో 36 గ్రామాల లో బెల్ట్ షాపుల్లో ధరలను ఇష్టారాజ్యంగా పెంచినారు.ఈ క్రమంలోనే అదనంగా అమాంతంగా పెంచిన మద్యం ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల27న సోమవారం ఉదయం 11 గంటలకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం సంకల్పంను చేపట్టారు.

తొలత కోదండ రామస్వామి గుడి దగ్గర నుండి ప్రదాన వీదులు గుండా తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అనంతరం మండల తహసీల్దార్ వారికి మండలంలోని వెలసిన బెల్ట్ షాపులో ఇష్టారాజ్యంగా అదనంగా పెంచిన మద్యం విక్రయాలును ఇకనైన కట్టడి చేయాలని ప్రదాన డిమాండ్ తో వినతిపత్రంను అందజేస్తారు అని వైసిపి మండల కన్వీనర్, కె, ధనుంజయ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు,వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు, మరియు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కన్వీనర్ కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై మద్యం బాటిల్స్ పై అదనపు బారం మెపే అక్రమ వసూళ్లకు వ్యతిరేకంగా మనంమంతా చేయి చేయి కలిపి ఐక్యంగా ఒక్కటిగా నిలుద్దాం అని వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులుకు కళ్యాణ దుర్గం వైసిపి సమన్మయకర్త, అనంతపురం జిల్లా,మాజి యం,పి, తలారి రంగయ్య, పిలుపునిచ్చారు.

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాకా బంధీ వాహనాల తనిఖీ



జనసముద్రం న్యూస్ జులై:23
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్

సుజాతనగర్ మండలం కార్పొరేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు

కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నాకా బంధీ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు నంబర్ ప్లేట్ లేని వాహనాలు హెల్మెట్ లేకుండా సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై మోటార్ వెహికల్ (వీఎ) యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఫైన్లు విధించారు నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై రమాదేవి హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సుజాతనగర్ స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐలు సత్యం శివాజీ గణేష్ హెచ్‌సీలు నరసింహారావు రవి పిసీలు బాబు మహేష్ నాగరాజు బాలకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు


## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి 5 వేల ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జులై 23

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన గంగాధరి రాములు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరా మార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతు ని కురుంబానికి 5 వేల రూపాయలను అంద జేశారు. ఈ కార్యక్రమంలోమునిసిపల్ చైర్మెన్ సత్యం మాజీ ఎంపీపి పుట్ట రామ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపి అనిల్ కుమార్ మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య నాయకు లు నాగులు నాయక్ అంజి నాయక్ అంజి మాస్టార్ వెంకటయ్య నిరంజన్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల పాత సామాగ్రి కి బహిరంగ వేలం,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 23:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనాలకు సంబంధించిన పాత స్పేర్ పార్ట్స్, టైర్లు, బ్యాటరీలు, వాహనాలలో వినియోగించిన ఇంజిన్ ఆయిల్ ను ఈనెల 27వ తేదీన రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, తెలిపారు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల, జిల్లాలకు చెందిన ఆసక్తి గల వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వేలంపాట వివరాల కోసం 8712656616, మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని అన్నారు


## జడ్పిటిసి శామ్యూల్ ని పరామర్శించిన బీజేపీ నాయకులు.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూలై 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల మండలంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి, చిన్న శస్త్రచికిత్స చేయించుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన జడ్పిటిసి సిగురుపల్లి సామ్యూల్ ను గురువారం పలువురు బీజేపీ నాయకులు ఆయన గృహంలో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల యువమోర్చా అధ్యక్షులు రాయపాటి శివరాజ్ చౌదరి, అబ్బ దాసరి నాగు, మిడత నాగేశ్వరరావు, మెట్టపల్లి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య పరీక్షలు.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం
ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.

మండలంలోని వెణుతురుమిల్లిలో గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు.

ఈ వైద్య శిబిరంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సీఈసీ అనుమకొండ దుర్గాభవాని వైద్య బందంచే ఉచిత కంటి వైద్య పరీక్షలను వందలాది మందికి నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్.గణేష్, తదితర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కీసర అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన






కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ ఘటన పై కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ పిలుపు మేరకు కీసర X రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ 1 కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న విజయ్ రెడ్డీ,మాజీ వార్డ్ సభ్యుడు ముద్దం వెంకటేష్, జీవన్ రెడ్డీ, గుర్రం లక్ష్మారెడ్డీ,చిక్కుడు రమేష్, తటాకం లక్ష్మణ్ శర్మ, జూపల్లి రవీందర్, రెడ్డబోయిన ప్రవీణ్, ముద్దం మల్లేష్, మచ్చని శ్రీశైలం, వెంకట్ చారీ,కందాడి సత్తిరెడ్డీ, దైయానంద్ గౌడ్, రామారం సుజాత మరియు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని మోదీ డౌన్ డౌన్ అంటూ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

## భద్రాచలం రామాలయంలో సాంప్రదాయ విరుద్ధంగా నియమించిన ఆస్థాన పురోహితుని తొలగించి అర్హుడైన వైదిక బ్రాహ్మణునిఅ పోస్ట్ లోనియమించాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేసిన భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం.



జనసముద్రం న్యూస్ జూలై 23
టెంపుల్ టౌన్ భద్రాచలం.

గతసాంప్రదాయాలప్రకారంవందలసంవత్సరాలుగా భద్రాచలంరామాలయంలో అత్యంత ప్రాధాన్యమైన ఆస్థాన పౌరోహితు లుగా వైదిక బ్రాహ్మణ సమాజానకి చెందినవారు ఆస్థాన పురోహితులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రామాలయం అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తూ వచ్చారు.

ఈమధ్య నియామకాలు జరిగిన మతపరమైన పోస్టులలో వైదిక బ్రాహ్మణ సమాజానికి అభ్యర్థుల ఎంపిక లో వైదిక బ్రాహ్మణులకు పూర్తి అన్యాయం జరిగింది.గతవంద లసంవత్సరాలుగా తమ సమాజం నిర్వహిస్తున్న ఆస్థాన పురోహితుని పోస్టు తమకు లభించక పోవడంతో తెలంగాణలో నివసిస్తున్న లక్షలాది మంది వైదిక బ్రాహ్మణ సమాజం వారు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ పేర్కొన్నారు.

రామాలయగత సాంప్రదాయాలకు అనుగుణంగా వైదిక బ్రాహ్మణసమాజాని కిచెందిన వారిని ఆస్థాన పౌరోహితునిగా నియమించి నట్లయితే దక్షిణ అయోధ్య గాపే రొ0దిన భద్రాచలం మరో అయోధ్యగా ప్రఖ్యాతి చెందుతుందని పురోహితులు తెలిపారు. విజ్ఞాపన పత్రం స్వీకరించిన కమిషనర్ తగు న్యాయం చేస్తామని తెలిపారు.

కొందరు స్వార్థపరుల కుట్రల కారణంగాభద్రాచలం రామాలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా ఆస్థాన పురోహితుని ఎంపిక జరగడంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పురోహితులు కమీషనర్కు తెలిపారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల రవికుమార్, కోపూరు. సుందర రామ శాస్త్రి, బుక్కపట్నం. రామాచార్యులు, దిలీప్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో ప్రత్యేక నాకాబందీ నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు

## అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ నేరాల నివారణ రోడ్డు భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు



జనసముద్రం న్యూస్ జులై:23
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 08.00 గంటల నుండి 10.00 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఏకకాలంలో ప్రత్యేక నాకాబందీ నిర్వహించారుజిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతిష్ఠమైన ప్రణాళికతో వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ళ జాతీయ రహదారులు ముఖ్య రహదారులు గ్రామాల్లో ఈ నాకాబందీ నిర్వహించబడిందన్నారుఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 3714 వాహనాలను తనిఖీ చేశారు వీటిలో 2384 ద్విచక్ర వాహనాలు 987 నాలుగు చక్రాల వాహనాలు 434 లారీలు ఉన్నాయితనిఖీల సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 510 మంది నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన లేదా నంబర్ ప్లేట్ లేని 308 వాహనాలు హెల్మెట్ ధరించని 524 మంది సీటు బెల్ట్ ధరించని 106 మంది మైనర్లు నడిపిన 14 వాహనాలు అక్రమంగా సైలెన్సర్ మార్పులు చేసిన 4 వాహనాలను గుర్తించారు ఈ తనిఖీల్లో 07 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు వెల్లడించారు అలాగే 15 అనుమతి లేని వాహనాలను స్వాధీనం చేసుకోగా తనిఖీల్లో చోరీకి గురైన ద్విచక్ర వాహనాని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు అదేవిధంగా 7 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది

నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలపై 764 స్పాట్ చల్లనలను విధించగా 1567 వాహనాల నుండి జరిమానా వసూలు చేయడం జరిగింది

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెల్మెట్ సీటుబెల్ట్ ధరించాలని చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలని సూచించారు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు జిల్లాలో నేరాల నియంత్రణ ప్రజల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేక నాకాబందీ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు

అలాగే అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు లేదా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని పోలీస్ వారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 1టన్ను బియ్యం విరాళం



నెల్లూరు, జులై 23, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

ఉదయగిరి పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 29న నిర్వహించనున్న గురుపౌర్ణమి మహోత్సవాలు, అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు నెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయానికి ఒక టన్ను బియ్యాన్ని విరాళంగా అందజేసి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తరఫున ఆయన ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులకు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తారని, వారికి అన్నదానం నిర్వహించేందుకు ఎంపీ అందించిన ఒక టన్ను బియ్యం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విలువైన సహకారానికి ఆలయ కమిటీ తరఫున ఎంపీకిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు మండల కూటమి నాయకులు ఆలయానికి చేరుకుని బియ్యాన్ని స్వీకరించి ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవ, దాతృత్వ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారని కొనియాడారు. సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ బాబు, సంధాని, పెద్ద వెంకటయ్య, బొజ్జ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి పని కల్పించాల్సిందే.



జనసముద్రం న్యూస్ జులై.23
గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం..

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓఎండీఇమ్రాన్అధ్యక్షతనవి.బి.జి.ఆర్.ఏ.ఎ ం.జి. పనుల డిమాండ్ పెంపు, పనుల ప్రణాళిక మరియు అమలుపై మండల సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇమ్రాన్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి పని కల్పించే దిశగా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల వారీగా పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన చోట కొత్త పనులను గుర్తించి వెంటనే ప్రారంభించేందుకుచర్యలుచేపట్టాలని ఆదేశించారు. పనుల అమలులో నాణ్యత, హాజరు నమోదు, పనుల పురోగతిని పెంచాలన్న ఆయన పనులను పరిశీలించాలని తెలిపారు. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పరస్పర సమన్వయంతో ఉండాలని కోరారు. ఏపీఓ నత్తా స్ఫూర్తి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# పనుల్లో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పై జరుగుతున్న పీఏసి సమావేశంలో పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు






**భీమవరం /విశాఖపట్నం జులై 23 జనసముద్రం ప్రతినిధి**
విశాఖపట్నంలో రెండురోజులపాటు జరుగుతున్న పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ పై పీఏసి చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
పురపాలక శాఖలో ప్రభుత్వ నిధుల ఖర్చు, ఆడిట్ అభ్యంతరాలు, అభివృద్ధి పనుల పారదర్శకత వివరాలను పీఏసి చైర్మన్ఎమ్మెల్యే అంజిబాబు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన పనుల్లో నిధులు దుర్వినియోగంకాకుండాసక్రమంగావినియోగించాలన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన వివిధ పథకాల కింద విడుదలైన నిధుల ఖర్చు పురోగతిపై సమీక్షించారు. ముందుగా పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు ను అడిషనల్ కమిషనర్ కీర్తి, జీవిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, తేజ్ భరత్ లు ఆహ్వానించి సత్కరించారు. పీఏసి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు పంపిణీ..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, జూలై 23:**



కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి, చినకొదమగండ్ల గ్రామాల రైతులకు కూటమి ప్రభుత్వం అందజేసే రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులమీదుగా అందజేయనున్నట్లు గురువారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. వేపకంపల్లి గ్రామంలోని బొడ్రాయి సెంటర్ల నందు ఈ నెల 25న ఉదయం 11 గంటలకు దాదాపు 1500 మంది
రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడానికి రెవిన్యూ అధికారులు సర్వసిద్ధం చేశారని పేర్కొంది.

# మండల స్థాయి సర్వసభ సమావేశం
# వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు అధ్యక్షతన సమావేశం






**మొగల్తూరు జూలై 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ సమావేశానికి వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిపై వివరాలు వెల్లడించారు. సమావేశంలో తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుధ్యం, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర ప్రజా సమస్యలపై చర్చించారు.
ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు సూచించారు. మండల అభివృద్ధికి అవసరమైన పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంప రోడ్ పనులపై వైస్ ఎంపీపీ కేరళ సుబ్బారావు ఆరా తియ్యగా పాత కాంట్రాక్ట్ క్యాన్సిల్ అయిందని నూతన టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని సంబంధిత ఆర్ అండ్ బి అధికారి బదులిచ్చారు. అనంతరం ఎంపీడీవో త్రిశూలపాణీ మాట్లాడుతూ తల్లికి వందనం నిధులు జమపై వివరణ ఇచ్చారు. మొగల్తూరు మండలంలో 10,176 మంది లబ్ధిదారులు ఉన్నారని వారికి 16 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో డబ్బు జమ అయినట్లు తెలిపారు. మండల పరిధిలో 884 మంది అర్హులు గా గుర్తించినట్లు తెలిపారు. ఫోర్ వీలర్,ఇన్కమ్ టాక్స్, గవర్నమెంట్ ఎంప్లాయ్, ఎక్కువ ఆస్తి, 300 యూనిట్లు మించి కరెంటు వాడకం ఈ కారణాలతో 884 మందిని అనార్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ఎవరికైనా సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ సచివాలయాల్లో పూర్తి వివరాలు తెలుసుకోవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి తిరుమానీ బాపూజీ, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణీ, వెలుగు ఏపీఎం జ్యోతిరాణి, పంచాయతీరాజ్ ఏఈ అరటకట్ల వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ డి. విజయ్ కుమారి, మండల ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ జవ్వాది వెంకటేశ్వరరావు, ఎంఈఓ సామ్యూల్ జాన్, జి ఎస్ డబ్ల్యు ఎస్ పరిధి డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ, ఆర్ అండ్ బి మరియు ఆరోగ్య శాఖ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు తోపాటు ఎంపీటీసీ సభ్యులు దొంగ వీర వెంకట సత్యనారాయణ, అందే ముక్తేశ్వరరావు, అండ్ రాజు సరాబంధు రాజు, తిరుమనీ స్వామి ఎన్నాబత్తుల ఉషారాణి, ఆకన దుర్గా దొరబాబు, మల్లాడి శాంతిరత్నం, మొగల్తూరు మండల సచివాలయ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ముసుగులో నీరు గారుతున్న పోరాటం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం**
**ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.23.**
ఉద్యమకారుల ముసుగులో పోరాటాన్ని నీరు గార్చేందుకు కనీసం లైసెన్సులు కూడా లేనటువంటి కొందరు నాయకులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు వెళ్లటం విడ్డూరంగా ఉందని కౌతవరం శాఖ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ నాయకులు వేమవరపు సత్యనారాయణ, నల్లమోతు సురేష్, నూతులపాటి కష్ణప్రసాద్ ఆరోపించారు. కౌతవరం సబ్ రిజిష్టారు కార్యాలయం ఎదుట గురువారం కొనసాగిన దీక్షలో దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్స్, స్టాంపు వెండర్సు పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి లైసెన్సు పొందనటువంటి దస్తావేజు లేఖరులు ఎలా తమ సంఘ నాయకులుగా పేరు చెప్పుకుంటారని ప్రశ్నించారు. కేవలం తమ ఉద్యమాన్ని పక్కదారి పట్టించేందుకు కొందరు నాయకుల ముసుగులో ప్రభుత్వంతో జరిపిన చర్చలను నమ్మవద్దని పేర్కొన్నారు. రాష్ట్ర సంఘ నాయకులంటే వారు నిర్ణయం తీసుకునే ముందు అన్ని జిల్లాల స్థాయి సంఘ నాయకులతో సంప్రదించటం కనీస ధర్మం అన్నారు. మూడు రోజులుగా చేసిన ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని నీరుగార్చటం ఒక కుట్రగా భావిస్తున్నామని ఆరోపించారు. ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఆందోళన విరమించడం జరగదన్నారు. ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేస్తూ జారీ చేసిన జీవో 396ను రద్దు చేయాలని కోరారు.

# నల్లి క్రిక్ డీ-సిల్టింగ్ (మట్టి పూడికతీత) పనులు పరిశీలన

**- ఏటిగట్టుపై రైతుల వాహనాలు వెళ్లే విధంగా పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తాం**
**- ఎమ్మెల్యే నాయకర్, ఇన్చార్జి రామరాజు**








**నరసాపురం జూలై 23**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఇరిగేషన్ మరియు డ్రెయినేజ్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెదమైనవానిలంక నుండి చినమైనవానిలంక వరకు పంటిపై ప్రయాణిస్తూ, డీ-సిల్టింగ్ అనంతరం గట్టులు పటిష్టత, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. గట్టుల బలోపేతం, నీటి ప్రవాహం సక్రమంగా ఉండేలా చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆక్వా రైతులకు డీ-సిల్టింగ్ పనుల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా సముద్రం మరియు నల్లి క్రిక్‌కు అనుసంధానంగా అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, నల్లి క్రిక్ డీ-సిల్టింగ్ పనుల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున తగిన పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తానని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. అనంతరం గట్టులు ఎక్కడైనా బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, భవిష్యత్తులో వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని, ఏ ఎం సి చైర్మన్ జక్కం శ్రీమన్నా రాయణ, వాతాడి ఉమా, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు, మైల శివ, ఒడుగు ఏసు, అద్దాల శ్రీనివాస్,ఇరిగేషన్ ఏఇ గోపాల్, డ్రైన్స్ ఇఇ సత్యనారాయణ, డ్రైన్స్ డిఇ మురళీకృష్ణ, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# వార్త రిపోర్టర్ పై దాడిని ఖండించిన రాజుపాలెం మండల రిపోర్టర్లు

**- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు**
**- రాజుపాలెం,వార్త రిపోర్టర్ పై దాడిని ఖండించిన రాజుపాలెం మండల రిపోర్టర్లు**
**- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు**




**(రాజుపాలెం), : (జన సముద్రం)( నాయక్)**
'వార్త' దినపత్రిక సత్తెనపల్లి ఇంచార్జీ పొత్తూరు వెంకటేశ్వర్లు (వార్త బుజ్జి) విలేకరిపై జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక జర్నలిస్టులు గురువారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను, సమాజంలో జరుగుతున్న అక్రమాలను నిరంతరం వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయడం అనాగరిక చర్య అని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా రిపోర్టర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవహేళన చేయడమేనన్నారు. ప్రభుత్వ భూమిలో కొందరు మట్టిని తోలి ఆక్రమిస్తూ అక్రమ వెంచర్లు వేస్తున్నారని నిజాలను నిర్భయంగా రాస్తున్నారనే కక్షతోనే కొందరు వ్యక్తులు ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు. జర్నలిస్టులకు రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ ఘటనపై తహసీల్దార్ స్పందిస్తూ, జర్నలిస్టులపై దాడులు చేయడం చట్టవిరుద్ధమని, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల డిమాండ్లు:కీలక నిందితులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలి. బాధిత విలేకరికి పూర్తి భద్రత, న్యాయం కల్పించాలి. జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, త్వరగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడికి మండలంలోని జర్నలిస్టులందరూ అండగా ఉంటామని స్పష్టం చేశారు తాసిల్దార్ వినతి పత్రం అందించిన వారు రామిశెట్టి శ్రీనివాసరావు నంబూరు సైదారావు ఉంగరాల కార్తీక్ బత్తుల సాంబశివరావు రాఘవ భూక్య ఆంజనేయ నాయక్ రామాంజనేయులు తదితర రిపోర్టర్లు పాల్గొన్నారు
'వార్త' దినపత్రిక సత్తెనపల్లి ఇంచార్జీ పొత్తూరు వెంకటేశ్వర్లు (వార్త బుజ్జి) విలేకరిపై జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక జర్నలిస్టులు గురువారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను, సమాజంలో జరుగుతున్న అక్రమాలను నిరంతరం వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయడం అనాగరిక చర్య అని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా రిపోర్టర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవహేళన చేయడమేనన్నారు. ప్రభుత్వ భూమిలో కొందరు మట్టిని తోలి ఆక్రమిస్తూ అక్రమ వెంచర్లు వేస్తున్నారని నిజాలను నిర్భయంగా రాస్తున్నారనే కక్షతోనే కొందరు వ్యక్తులు ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు. జర్నలిస్టులకు రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ ఘటనపై తహసీల్దార్ స్పందిస్తూ, జర్నలిస్టులపై దాడులు చేయడం చట్టవిరుద్ధమని, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల డిమాండ్లు:కీలక నిందితులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలి. బాధిత విలేకరికి పూర్తి భద్రత, న్యాయం కల్పించాలి. జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, త్వరగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడికి మండలంలోని జర్నలిస్టులందరూ అండగా ఉంటామని స్పష్టం చేశారు తాసిల్దార్ వినతి పత్రం అందించిన వారు రామిశెట్టి శ్రీనివాసరావు నంబూరు సైదారావు ఉంగరాల కార్తీక్ బత్తుల సాంబశివరావు రాఘవ భూక్య ఆంజనేయ నాయక్ రామాంజనేయులు తదితర రిపోర్టర్లు పాల్గొన్నారు

# ఆలయ పవిత్రతను కాపాడండి.. అవినీతిని అరికట్టండి: ధర్మకర్తల మండలికి బీజేపీ విజ్ఞాపన



ట్రస్ట్ బోర్డ్ మెంబర్లకు వినతిపత్రాన్ని అందిస్తున్న బిజెపి ధార్మిక పరిషత్ జిల్లా కన్వీనర్ మైలు శ్రీనివాస్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 23**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వృధా ఖర్చులు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలు, మరియు అక్రమాలపై భారతీయ జనతా పార్టీ ధార్మిక పరిషత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు దేవస్థాన ధర్మకర్తల మండలికి పలు కీలక ప్రతిపాదనలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని గురువారం అందజేసి, తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు.

**భూగర్భ జలాల పరిరక్షణ - బోర్లు. త్రవ్వకం నిలుపుదల.**
గత 20 సంవత్సరాలుగా ద్వారకాతిరుమల మండలం భూగర్భ జలాల పరంగా 'రెడ్ జోన్'లో ఉంది. ఇటువంటి ప్రాంతంలో రూ. 3.5 కోట్ల వ్యయంతో కొత్తగా 10 బోర్లు త్రవ్వాలని బోర్డు నిర్ణయించడంపై బీజేపీ ధార్మిక పరిషత్ అభ్యంతరం తెలిపింది. భూగర్భ జలాలను అపరిమితంగా తోడేస్తే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని హెచ్చరించింది. వెంటనే ఈ ప్రతిపాదనను నిలిపివేసి, నిలిచిపోయిన సత్యసాయి వాటర్ పైప్‌లైన్‌ను పునరుద్ధరించాలని కోరింది.

**మాస్టర్ ప్లాన్ అమలులో వైఫల్యం - నిధుల దుర్వినియోగం.**
సరైన ప్రణాళిక లేకుండా కోట్లు వెచ్చించి నిర్మాణాలు చేపట్టడం, నెలలు తిరగకముందే వాటిని కూల్చివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో సప్త గోకులాలు, ప్రోటోకాల్ ఆఫీసులు, సి.ఆర్.ఓ. ఆఫీసులు, మరియు రూ. 4 కోట్లతో నిర్మించిన కోనేరు కనీసం నలుగురు స్నానానికి కూడా ఉపయోగపడకపోగా ఇద్దరి దుర్మరణానికి కారణమైందని గుర్తుచేశారు. మాస్టర్ ప్లాన్‌లో భాగం కాని ఏ ఇతర భవిష్యత్ నిర్మాణాలను చేపట్టవద్దని స్పష్టం చేశారు.

**నాణ్యత లేని ఉత్పత్తుల విక్రయాలు.**
గోశాల నుండి ఎటువంటి పాల ఉత్పత్తులు లేకపోయినా, స్వామి వారి పేరుతో పెయిన్ బామ్‌లు, అత్తరులు, డిటర్జెంట్లు, షాంపూలు వంటి నకిలీ వస్తువులను ఎటువంటి తయారీ అనుమతులు లేకుండా విక్రయించడంపై మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి వ్యాపారాలు మరియు వస్తువులే తయారు చేయని పరిశ్రమలకు దేవస్థాన స్థలాలను కేటాయించడాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు.

**అన్నప్రాసన టికెట్ల రద్దు & ఇతర డిమాండ్లు.**
అనివేటి మండపంలో అన్నప్రాసనల కోసం వసూలు చేస్తున్న రూ. 2,000 టికెట్‌ను వెంటనే రద్దు చేసి ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. దేవస్థానం వార్షిక ఆదాయం రూ. 200 కోట్లకు పైగా ఉన్నప్పటికీ, ప్రసాదాల నష్టం పేరుతో ధరలు పెంచడం పేదలకు దైవాన్ని దూరం చేయడమేనని పేర్కొన్నారు.
అలాగే, దేవస్థానానికి బలవంతంగా అంటగట్టిన దత్తత దేవాలయాలను తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించాలని కోరారు.
ఆలయ పవిత్రతను కాపాడటంలో, వృధా ఖర్చులు మరియు అవినీతిని అరికట్టడంలో ధర్మకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మిగులు ఆదాయాన్ని బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో భద్రపరచాలని బీజేపీ ధార్మిక పరిషత్ జిల్లా కన్వీనర్ మైలు శ్రీనివాసు, మండల యువ మోర్చా అధ్యక్షులు రాయపాటి నాగ వెంకట శివ రాజు ,ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## పాడి రక్షణే కూటమి ప్రభుత్వ తక్షణ కర్తవ్యం..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 23

పాడి పశువుల రక్షణే కూటమి ప్రభుత్వ తక్షణ కర్తవ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. నియోజకవర్గంలోని శిధిలావస్థలో ఉన్న పశు వైద్యశాలల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతాంగ మనుగడకు, పంటల దిగుబడికి దోహదం చేసే పాడి పశువుల ప్రాధాన్య గురించి తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వాటి సంవృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న పశు వైద్యశాలల నూతన భవనాల నిర్మాణాలకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబును వెలగపూడి సచివాలయంలో కలిసి, నిధుల మంజూరుకు వినతి పత్రం సమర్పించామన్నారు. శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణాలకు అందించిన వినతి మేరకు స్పందించిన సీఎం నిధులు మంజూరుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. రెంటచింతల మండల కేంద్రం, మంచికల్లు గ్రామాల్లోని పశువైద్యశాల నిర్మాణానికి రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ముంజూరైన నిధులతో రూ.20 లక్షలతో రెంటచింతల పశువైద్యశాల, రూ.30 లక్షలతో మంచికల్లు గ్రామ పశువైద్యశాల పాత భవనాల స్థానంలో నూతన భవనాలను నిర్మించనున్నామని ఆయన వెల్లడించారు. పల్నాడు జిల్లా అత్యంత వెనుకబడిన మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అడిగిందే తడువుగా కుప్పంతో సమానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు అందిస్తూ.., ప్రజల హృదయాల్లో అభివృద్ధి ప్రదాతగా చెరగని ముద్ర వేసుకుంటున్నారని ఎమ్మెల్యే జూలకంటి కొనియాడారు.

## చినుకు పడితే జారుడే..!

**- మొగల్తూరువెంప రహదారి దుస్థితి!**

**- ఏడు సంవత్సరాలుగా పూర్తి కాని రహదారి నిర్మాణం**



మొగల్తూరు జూలై 23 జనసముద్రం ప్రతినిధి

మొగల్తూరు నుంచి వెంప గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అద్వాన స్థితికి చేరుకుంది. స్వల్పంగా చినుకు పడినారహదారిపై బురద పేరుకుపోయి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ మార్గంలో తరచూ జారిపడే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

నిర్మాణం ప్రారంభించి వదిలేయడంతో రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. ఏడు సంవత్సరాలు గడిచినా రహదారి పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం మారే రెండు సంవత్సరాలు పూర్తయిన రహదారిపై నిర్మాణంపై ఎటువంటి స్పష్టత లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవల వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెబుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ

తాజా వార్తలకోసం మా వెబ్సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్స్క్రైబ్ చేసుకోండి

94941 84136

fb/janasamudram

www.janasamudram.com

www.epaper.janasamudram.com

youtube / janasamudram.com


## ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు ధర్మకర్తల మండలి కీలక నిర్ణయాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం ధర్మకర్తల మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

బోర్డు అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త ఎస్.వి.సుధాకర రావు అధ్యక్షతన, దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.త్రినాథ రావు పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన నూతన సేవలు, భద్రత మరియు సౌకర్యాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకుఆమోదముద్ర వేశారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు చింతమనేని హనుమంత రావు, చలువాది శివ కృష్ణ బ్రహ్మయ్య, పల్లి శ్రీనివాసరెడ్డి, కాకి సురేష్ కుమార్, అచ్యుత సత్యనారాయణ, హోట వీరభద్రరావు, కంపసాటి నాగసీత, పాలూరి వెంకటచరిత, కింతాడ కళావతి, కడియం సత్యవతి, చిరుగూరి సుశీల, కసిరెడ్డి మధులత, యు.కె. సుహాసిని, మరియు ప్రధాన అర్చకులు(ఎక్స్-అఫిషియోమెంబెర్)పి.వి.ఎస్.ఎస్. ఆర్.జె. ఆచార్యులు పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:

స్థానికులకు శీఘ్ర దర్శనం. ద్వారకా తిరుమల గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం అమలవుతున్న ప్రత్యేక మార్గం ద్వారా శ్రీ స్వామివారి శీఘ్ర దర్శన సౌకర్యాన్ని యథావిధిగా కొనసాగించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

అష్టోత్తరశతనామార్చన సేవ ప్రారంభం. భక్తుల కోరికమేరకు ఆలయ అంతరాలయంలో మూలమూర్తులకునూతనంగా 'అష్టోత్తరశతనామార్చన సేవ'ను ప్రవేశపెట్టారు. ఈ సేవలో పాల్గొనే దంపతులకు రుసుము రూ.3,116/- గా నిర్ణయించారు. అంతేకాకుండా ఆలయంలో ప్రాచీన 'కోట తులసీ పూజ'ను పునఃప్రారంభించడంపై సమీక్ష జరిపారు.

కొండపై విజయ డెయిరీ షాపు. శ్రీవారి కొండపైకి విచ్చేసే భక్తులకు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు అందించేందుకు వీలుగా కృష్ణా జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్ కం లిమిటెడ్ (విజయ డెయిరీ) వారికి ప్రత్యేక విక్రయ షాపు కేటాయించేందుకు అంగీకరించారు.

బస్సు షెల్టర్లు/ విగ్రహాలకు రంగులు.

భక్తుల సౌకర్యార్థం భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఉపాలయం వద్ద, వకుళమాత అన్నప్రసాద భవనం వద్ద ఆధునిక పి పి జి ఐ బస్సు షెల్టర్లు నిర్మించనున్నారు. అలాగే హైస్కూల్ గ్రౌండ్ లోని గరుడాళ్వార్ విగ్రహం, ఆళ్వార్ సదనంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలకు రంగులు వేసేందుకు అంచనాలు ఆమోదించారు.

ఆగమ విద్యార్థులకు అప్రెంటిస్. దేవస్థాన ఆగమ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు విధిగా మూడు (3) నెలల పాటు దేవస్థాన అనుబంధ ఆలయాలలో అప్రెంటిస్ చేయాలని స్పష్టం చేశారు.

పాఠశాల ఆవరణలో వినాయక మందిరం.

సంస్కృతోన్నత పాఠశాల ప్రహరీ వెలుపల ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని పాఠశాల గ్రౌండ్ లోని ఖాళీ స్థలంలోనికి మార్చి నూతనంగా నిర్మించే ప్రతిపాదనను ఆమోదించారు.

ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు. ఆశ్వయుజ మాస తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా తాత్కాలిక గోల్డ్ కలర్ ఫైబర్ మండపం, పందిళ్లు మరియు కలరింగ్ పనుల అంచనాలను ఆమోదించారు.

లైసెన్సులు & టెండర్లు.

కొండపై వాహనాల టోల్ రుసుము వసూలు లైసెన్స్ (2 ఏళ్ల కాలపరిమితి) మరియు మైలవరం దత్తతాలయాల కొబ్బరి చెక్కల ప్రోగుచేసే హక్కుల వేలం పాటల హెచ్చు మొత్తాలను ఖరారు చేశారు. అలాగే ప్రసాదాలు, అన్నప్రసాదం నిమిత్తం 21 రకాల రసవర్గముల సరఫరా ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లను ఆమోదించారు.

ఆదాయ - వ్యయాల ఆమోదం. ప్రధాన దేవాలయంతో పాటు, దత్తతాలయాలు మరియు వివిధ ట్రస్ట్ ల జూన్, 2026 నెలవారీ ఆదాయ వ్యయాలను పరిశీలించి ఆమోదముద్ర వేశారు.

చివరగా, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పకడ్బందీ భద్రతా చర్యలు మరియు దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని బోర్డు సభ్యులు సమీక్షించారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ శ్రీశ్రీశ్రీ కండిగలమ్మకు ఆషాడ సారె అందజేత.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంది, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు గురువారం నాడు ద్వారకా తిరుమల శివారులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు.

మండల జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి గర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ..

డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేస్తూ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే, కండిగలమ్మ అమ్మవారి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించిన చిలుకూరి ధర్మారావు కుటుంబ సభ్యులను ఆయన ఈ

సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షుడు దాకారపు నరసింహామూర్తి, సున్నంపల్లి సొసైటీ అధ్యక్షులు సాయి సుధాకర్, వెంకట కృష్ణాపురం సొసైటీ అధ్యక్షులు అద్దంకి సోమశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తరగళ్ల శ్రీనివాసరావు, వీర మహిళ అరుణకుమారి, ఓం నమశ్శివాయ కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ మహంకాళి హరిబాబు, జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ ఉనమట్ల సత్య దూమంత్రగూడెం జనసేన పార్టీ అధ్యక్షులు గుడిసె పోసే వెంకటరత్నం, నల్లజర్ల మండలం జనసేన పార్టీ కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, పీకన్నాపురం గ్రామ అధ్యక్షులు పండు, ఐ.యస్. రాఘవపురం పార్టీఅధ్యక్షులునాగాంజనేయులు,గుండుగొలనుకుంట జనసేన నాయకులు పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దేవస్థానం సంస్కృత పాఠశాల మైదానంలో పెరిగిన పిచ్చిమొక్కలు, మద్యం సీసాలు.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాలక్రీడాప్రాంగణంఅసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుండటంపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల మైదానంలో నిత్యం మద్యం సేవిస్తున్నారనే ఆరోపణలు వస్తుండగా, అక్కడ భారీగా ఖాళీ బీర్ బాటిళ్లు, మద్యం సీసాలు ప్రత్యక్షమవడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

ప్రతిరోజూ విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి, స్థానికులు వ్యాయామం చేయడానికి ఈ క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగిస్తుంటారు.

అయితే మైదానంలో మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు దర్శనమిస్తుండటంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ పగిలిన గాజు సీసాల కారణంగా ఇప్పటికే కొందరు విద్యార్థులు గాయాలపాలైనట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారులు చదువుకునే దేవాలయం లాంటి విద్యాసంస్థ ప్రాంగణంలో ఇలాంటి దృశ్యాలు చోటుచేసుకోవడం విద్యార్థుల మానసిక వికాసంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని గ్రామస్తులు మండిపడుతున్నారు.

మరోవైపు, మైదానం చుట్టూ పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోవడంతో విషసర్పాలు, పాములు సంచరించే ప్రమాదం పొంచివుంది. దీనివల్ల ఎప్పుడేం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత విద్యాశాఖ అధికారులు, దేవస్థానం యాజమాన్యం తక్షణమే స్పందించి మైదానంలో పెరిగిన పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే రాత్రివేళల్లో క్రీడా ప్రాంగణంలో నిఘా పెంచి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపైచట్టపరంగాకఠినచర్యలుతీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరారు.


H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS

Telugu Daily

RNI APTEL : 16151

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Published by Rajeshwari Publications

www.janasamudram.com fb/janasamudram 9494184136

# విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram